ప్రచురణ నెం. 113

ప్రథమ ముద్రణ
మార్చి '53
ద్వితీయ ముద్రణ
మార్చి '55

# రూపాయి

Akella Raghavendra's
Online-ias.com

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు,
విజయవాడ-2.

# ప్రవేశిక

ఇది అయిదు కథానికల ఆణిముత్యాలహారం. ఇంచుమించు రెండు గంటలకాలంలో దీని పఠనం పూర్తి అవుతుంది. ఈ రెండు గంటల కాలంలోను పఠితకు ఒక లోకం కనిపిస్తుంది. చదువుతూవుంటే జీవితంలో నుంచి నడిచివెడుతున్నట్లనిపిస్తుంది. దారిలో వింత వింత మనుష్యులు తారసిల్లి ఎంతో పరిచయమున్నట్లు మనల్ని పలకరిస్తారు, ప్రశ్నిస్తారు. కలివిడిగా మనతో కలసిపోతారు. దారిలో, దారితప్పి దిక్కులు చూసే మనుష్యులు, గమ్యం తెలియక ఆగిపోయిన మైలురాళ్లవంటి మనుష్యులు అలజడితో మనకేసి చూస్తారు: అడుగడుగునా ఒక ప్రకృతి దృశ్యమో, అద్భుత సన్నివేశమో, మానవ ప్రవర్తనో మనల్ని రసార్ద్రహృదయులను చేస్తాయి. ఆహ్లాదం, ఆనందం, విచారం, విషాదం కలిగి మనసు ఆరోగ్యస్నానం చేసినట్లవుతుంది. మనం జీవిస్తున్న ప్రపంచం యింత క్రూరంగా, పరుషంగా వున్నదా అనిపించి, పౌరుషం ముంచుకొస్తుంది. పఠిత అంతర్ముఖుడై తనలో తాను తర్కించుకుంటాడు. పఠితలను అంతర్ముఖులను కావించే యిట్టి సాహిత్యాన్ని సృష్టించినవారు అప్పారావుగారు. ఆయనతో తెలుగు కావ్యవస్తువుమారి కొత్తపుంతలకు మళ్లింది. రాజుల జీవితం, రాణివాసంలో ఎండకన్ను, వానకన్ను ఎరుగని ప్రబంధనాయికల విప్రలంభ శృంగారచేష్టల గత్తరలోపడి యిరుక్కుని యువతలకి రాలేని సాహిత్యం పోయి, సామాన్యుని ప్రేమ, దైన్యావస్థ, ఆనందం, భీతి వారి రచనలలో ప్రతిబింబితమైనాయి. సామాన్య మానవుడు ఆయన కావ్యవస్తువు. సాధారణ సాంఘిక జీవితంలోని అసాధారణతలు ఆయనకు యితివృత్తాలు. సమాజ క్రూర అత్యాచారాలకు, నీతులకు బలి అయిన పుత్తడిబొమ్మ పూర్ణమ్మ,

Akella Raghavendra's Onlineias.com

కన్యక, మెటిల్డా బలబల కన్నీరును కారుస్తూ కనిపిస్తారు. సమాజ క్రౌర్యతను, నైచ్యతను, మోసానికి, స్వార్థానికి ఛాయలుగా రామప్పపంతులు, విశ్వనాథశాస్త్రి, మనవాళ్ళయ్య, శరభయ్య యిత్యాదుల పేరులను మనం చూస్తాము. వివాహసంస్థలో వున్న దౌష్ట్యతను, సామాజిక నియమాలకు బలిఅయిన అనేకమంది ఆడపిల్లలు వారి సాహిత్యంలో గోచరిస్తారు. అత్తవారింటికెళ్ళి ముసలి మగనితో కాపురం చేయలేక ప్రాణం త్యజించిన పూర్ణమ్మ; ముసలిమగనినీ, ఎదురౌతున్న పరిస్థితులను యథాతథంగా స్వీకరించి, తిరస్కరించలేక చనిపోయి బతుకుతున్న మెటిల్డా, కృత్రిమ ఆచారాలు, మతధర్మాలు, సంప్రదాయాలు నరకకూపంవంటి ఇళ్ళలోకి తరమగా, పడుపువృత్తి తప్ప గత్యంతరంలేని సరళ, మధురవాణి, బాల్యంలోనే మూడు ముళ్లూ పడి, పుస్తెముడి తెగి కాపురం ముక్కచెక్కలై పూసలవలె కన్నీరును రాల్చే బుచ్చమ్మ ఒకే జీవిత సమస్యకు వివిధ రకాల ప్రతిబింబాలు. సరళ, పూర్ణమ్మ, మధురవాణి, కన్యక, మెటిల్డా యింత దుస్థరంగా జీవిస్తున్నా, వారి కన్నీటిగాథలను తమ తల్లిదండ్రులతో చెప్పుకోరు. జీవితం విషాదమయమయిన యీ యువతులందరూ తమ గొంతులను అప్పారావుగారి రచనలలో విప్పుకుంటారు. అణచివేయబడిన కోరికలతో నిండిన తమ హృదయాలను మాయా మర్మం, కల్లా కపటం లేకుండా ఆయనతో విప్పిచెప్పుకుంటారు. ఆయనను తండ్రిగా భావించి తల్లిలేని తండ్రిచాటున పెరిగిన పిల్లలవలే మనకు కనిపిస్తారు. కనుకనే సమాజంలో అట్టడుగున పడిపోయిన మానవుల కోరికలను, వేదనలను, అనుభూతులను, హక్కులను ప్రకటించే ప్రతినిధి ఆయన.

ఆయన కవి; నాటక కర్త; కథకుడు; ఊహుం, ఈ మూడూను! 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' కవితారూప అపురూపకథానిక. 'లవణరాజు కల' కవితామయ ఏకాంకిక. పద్యకవితలో కనిపిస్తున్న కథానికా లక్షణాలు ఒకచోట సమన్వయింపబడి, వచన రచనలో పర్యవసించి, 'ఆణిముత్యాలు'గా ఆంధ్ర సాహిత్యంలో అలరారుతున్నవి. కథానికా, నాటక, కవితా శిల్పరీతులు, ఒకరిలోనే మూర్తీభవించడం ఎక్కడో కాని వుండదు. ఆ 'వుండడం' అప్పారావుగారిలో వుంది.

Akella Raghavendra's
Onlineias.com

కథానికారచనలో నాటకీయత, క్లుప్తత వీరి పద్ధతి. అలాగని విషయాన్ని కుద్దించరు. పాత్రలను మరుగుజ్జులుగా తయారుచేయరు. పాత్రల సన్నివేశాల సంఘటనల అల్లికలో గొప్ప తార్కికశక్తీ, మహత్తర కల్పనా, యోజనా, విస్తీర్ణతా అడుగడుగునా కన్పిస్తాయి. సన్నివేశానికి తగిన వాతావరణం, వాతావరణానికి తగిన పాత్రీకరణ కథానికలలో రమ్యంగా అమరి పఠిత హృదయంపై చెరగని ముద్రలను వేస్తుంది. 'మీ పేరేమిటి?' అనే కథానిక విమర్శనా వాస్తవికతకు ఒక ఉదాహరణ. చిత్రరచనలో రేఖ ఆలోచనకు వర్ణం, ఉద్రేకానికి ఆలంబనం. ఇది సాహిత్యరచనలో ఒక రేఖాచిత్రం. అడుగడుగున వ్యాఖ్యానం గోచరిస్తూ వుంటుంది. ఆ నాడు గ్రామాలలో బాగా పాతుకుపోయివున్న మూఢవిశ్వాసాలను, అంధ నమ్మకాలను, మత డాంబికాలను, ప్రగల్భాలను తూర్పారబట్టే కథానిక. ప్రతిపంక్తి ఒక బాకుపోటు. ఈ దేశంలో పాండవులుండని గుహలు, సీతమ్మవారు స్నానమాడని గుంటలు లేవు. తాము అవతార పురుషులమని వెర్రి వేషాలు వేసే శరభయ్య, మనవాళ్ళయ్యల ప్రవర్తన మరుతమన్నా మరువలేనివిధాన చిత్రించబడింది. మత అజ్ఞానంపై విప్లవధ్వజం ఎత్తి సర్వమత సహనాన్ని బోధిస్తుంది. మానవుడు మతంపేరిట ఏర్పరచుకున్న విలువలు ఎంత గుల్లగా, ఎంత పేలవంగా వున్నవో నిరూపించి, మనల్ని 'మీ పేరేమిటి?' అని ప్రశ్నిస్తుంది. వంటిల్లు అలుకుతూ తనపేరు మరిచిపోయిన ఈగలా ఈ కథ చదువుతూ, మన పేరు మనమే మర్చిపోతాం. 'దిద్దుబాటు' అనేది నాటకీయ శైలిలో నడచిన కథానిక. ఇంటి యిల్లాలును మరచిన గోపాలరావును వేశ్యామోహంనుంచి మళ్ళించ భార్య చక్కనిగుణపాఠం చెబుతుంది. నాయకుడు పరస్త్రీవశుడైనాడని, యిందులో నాయిక దుఃఖిస్తూ కూర్చోదు. కథానిక సూటిబాటపై నడిచి, కొంతదూరం వెళ్ళి, అక్కడ ఒక మలుపు తిరుగుతుంది. ఆ మలుపే కథానికకు జీవం. కథ ప్రారంభమయిన దగ్గర నుంచీ నౌకరు రాముడు నవ్వుతూవుంటాడు. కాని, ఆ నవ్వు కథానాయకునకూ తెలియదు; మన కంతకన్నా తెలియదు. ఆ నవ్వు ఎంత నిగూఢార్థ సహితమో కథాంతంలోమాత్రమే తెలుస్తుంది. కథ ప్రారంభంలో అంటుకున్న తుపాకీమందుకూరిన కొన్నివాక్యాలు కథ చివరలో ప్రేలి నిప్పురవ్వలను చుట్టూవిస్తరిస్తాయి. ఈ పద్ధతి వాక్యరచన, సన్నివేశ

Akella Raghavendra's Online-ias.com

గడుసుతనంగా నిర్వహింపబడింది. కథలో ఎక్కడా తనకు తానై కనిపించదు. అంతటా కనిపిస్తుంది. ఇది పరోక్షపాత్రీకరణ. కథాంతమందు "మంచముక్రిందనుండి అమృతనిష్యందినియగు కలకలనగవును, కరకంకణముల హృద్యారావమును విన" వస్తాయి. కమలిని చేతి గాజులధ్వని మన హృదయంలో ప్రతిధ్వనిస్తూ వుంటుంది. రాముడి వీపుమీద కోపంతో గోపాలరావు వేసిన గుద్దు శారీరకంగా రాముడికి తగిలినా, నిజానికి ఆ గుద్దు మానసికంగా గోపాలరావుకే తగిలింది. గోపాలరావువంటి ప్రవర్తనగల అనేకులకు నైతికంగా తగులుతూనేవుంటుంటుంది! 'మీ పేరేమిటి?' అనే కథవలె 'పెద మసీదు' మత సంబంధి. ఇది అప్పారావుగారి అసంపూర్ణ రచనలలో ఒకటి. హిందూమతాభిమాని నారాయణభట్టు, కాశీనుంచి తన గ్రామం తిరిగి రాగా, తన హిందూదేవాలయం పెద్ద మసీదుగా మారిపోతుంది. కాలవైపరీత్యానికి పరితపిస్తుండగా తన మేనమామే అన్యమతస్థుడయిపోతాడు. నారాయణభట్టూ, అతని మామా ఒకరికొకరు అభిముఖంగా నించున్నారు. ఒకరు పులి; మరొకరు సింహం; ఇద్దరూ బోనులోనుంచి బయటకువచ్చి ఒకరినొకరు ఎదురైనపుడు ఏమవునో కాని, కథానిక అసంపూర్తిగా వుండిపోయింది. కాని "అయితే సవ్వేసా మావా" అనే నారాయణభట్టు వాక్యంతో కథానిక పూర్తిఅయినదన్నా అనుకోవచ్చును. 'మతము : విమతము' అనే శీర్షికను పరామర్శించి, అప్పారావుగారి దృష్టినీ, మతాన్నీ తెలుసుకుంటే యిందులో ఏది మతమో, ఏది మతం కానో చెప్పడం ఆయన ఆశయమైవుంటుందని గ్రహించుకోవచ్చును. ప్రస్తుత సమాజంలో స్త్రీల నికృష్టతకు ప్రతినిధి మెటిల్డా. జీవితంలో ఎన్నో అభిరుచుల వైపుకు ఆవిడదృష్టి మరలుతుంది. అనేక ఆశయాలు, కలలు ఆమె హృదయంలో కదులుతూ వుంటాయి. కాని వృద్ధ వివాహఫలితంగా ఆమె సాంసారిక జీవితం విషాదవంతమవుతుంది. 'దిద్దుబాటు' కథలో నాయిక కనిపించదు. మెటిల్డాకథలో నాయిక కనిపించీ మాట్లాడదు. ఇది మరీభరించరాని విషాదం. పతిత వొళ్ళును కాల్చే విషాదం. మెటిల్డా పెనిమిటి ముసలిపులి. భార్యను కాయిదా పెట్టేవాడు. అతని కాయిదా ఆమె మనసుకు కాయిలా చేసింది. మొగుడు చాలడేమోఅన్నట్లు అతని అక్క చిలిపి జగడాలు పెట్టేది. మెటిల్డా నవ్వుమొహం ఎరుగదు. ఎప్పుడూ విచారరేఖలు వదనంలో కనిపించి దుఃఖం కలిగించేవి. భర్త స్వాతంత్ర్యం యిచ్చానని ప్రకటించినా

Akella Raghavendra's Online-ias.com

అతని ఉద్దేశం పవిత్రమైనది కాదని ఆమెకు తెలుసు. ఒకవేళ స్వాతంత్ర్యం యిచ్చినా ఆమె యింకొకచోట జీవించలేదు. రెక్కలు కత్తిరించబడిన రామచిలుక మెటిల్డా. ఈ సమాజపుపంజరంలోనుంచి ఎగిరిపొమ్మన్నా ఎగిరిపోలేదు. దీనికి కారణం స్త్రీలకు అన్ని సామాజిక యిబ్బందులూ హేతువులే. రామారావు అనే పాత్ర పలికినట్లు "మెటిల్డాని భర్త ఎన్నడైనా కొట్టాడని విన్నామా? లేదు. తిండికి లోపంలేదు; గుడ్డకి లోపంలేదు అతను చెప్పినట్టు మెసులుతుంటే నెమ్మదిగా కాలంవెళ్ళడాని కభ్యంతరం లేదు." కనుకనే అప్పారావుగారు లేఖలలో "ఈ సమాజంలో స్త్రీల కన్నీటిగాథలకు కారణం నాకు తెలుసును; తిరిగి వివాహమాడకూడదనే నియమం, విడాకులహక్కు లేని కారణం, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం స్త్రీల కన్నీటిగాథలకు హేతువులు. ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరిగి రచిస్తారు!" అని వ్రాసిన పంక్తులు యిక్కడ మనకు జ్ఞాపకానికి వస్తున్నాయి. వివాహసంస్థ పెళ్ళిపీటమీదు మెటిల్డాను ఉరిపీటపై కూచోబెట్టింది. గడియకో, క్షణానికో ఉరిపీఠమెక్కేవారు మాట్లాడ గలిగింది ఏమీలేదు. వారిని రక్షించేది ఇతరులే. కనుకనే ఈ చిన్నకథలో మెటిల్డా మౌన. 'సంస్కర్త హృదయం' ఒక వర్ణచిత్రంవంటిది. అప్పారావుగారి కథాకథన వర్ణనాత్మక, నాటకీయ శైలులకు యిది ఒక ఉదాహరణ. వివిధ రకాల మానవులను, పరిస్థితులను మైక్రోస్కోపుముందు వుంచి విశ్లేషించినట్లు కనిపిస్తుంది. చక్కని సన్నివేశాల తర్కము, సంఘటనల అల్లిక, నిర్దిష్ట గమ్యస్థానమూ గల ఈ కథాప్రణాళిక నిజంగా గొప్పది. ప్రత్యక్ష జీవితానుభవాలనుంచి కాక పుస్తకాలలోని రెడీమేడ్ సిద్ధాంతాలను అలవర్చుకున్నవాడు రంగనాథయ్యరు. సమస్యకుగల పుట్టుపూర్వోత్తరాలను మథించక, ఉద్రిక్తస్వభావంతో పరిశీలించుతాడు. సమాజంలో పడుపువృత్తికి తప్పని పరిస్థితులవలన దిగజారిన వేశ్యలపై ఆయనకు వుండేవన్నీ విపరీతపు టభిప్రాయాలే. సమాజంలో ఏ దౌష్ట్యవిధానాలు స్త్రీలనింతటి దుర్భరస్థితికి గెంటుతున్నవో ఆ సామాజిక వాతావరణంనుంచి ఆ సమస్యను కత్తిరించి విడిగా దాని నొక్కదానినే పరిశీలించుతాడు. సామాజిక సంబంధాలు మారనిదే, విలువలు మారనిదే, ఈ అసహజ విధానం మారదని అతను గ్రహించుకోలేక తబ్బిబ్బుపడతాడు. ఈ దృష్ట్యా అతనికి అసలుసమస్య జటిలం కాసాగింది. అతనిది వ్యక్తిగత దృష్టి. ఈ బల

Akella Raghavendra Online-ias.com

హీనతలు అతని స్వభావంలో యిమిడివున్నవి కనుకనే, సమాజంలో పడుపు వృత్తికి కొందరు విధిలేక, గత్యంతరంలేక ఈడ్వబడుతున్నారని గ్రహించక, అందుకు స్త్రీల మనోవాంఛలూ, శారీరకదుర్బలత్వం హేతువులని సాధారణీకృతిచేసి, ఆ సిద్ధాంతాన్ని అందరిపట్ల అనువర్తింపచేసుకుంటాడు. అప్పారావుగారి మాటలలోనే "కొన్ని సిద్ధాంతాలు, నమ్మకాలు ప్రాణే సరుకున్నమాట నిజమే; కాని అవి అనంతమైన జీవిత సంఘర్షణనుంచి జనించినవి కావు. అందువలన బలీయమైనవి కావు." కనుకనే [illegible] సరళ కనిపించగానే యిట్టే అతని మనస్సును ఎగవేసినట్లవుతుంది. "నిన్నెవరూ ప్రేమించడం లేదా" అనే అతని ప్రశ్నకు "నన్నా, ప్రేమించడమా? ప్రేమించడం! ఎంతవింతమాటలండీ మీవి! నన్ను కన్న మాఅమ్మకే ప్రేమంటే ఏమిటో తెలియదు" అని సరళ జవాబిచ్చింది. రంగనాథయ్యగారు నైతికంగా ఓడిపోయి, ఆమె చేత మానసికంగా జయించబడ్డాడు. మెటిల్డా కథలో అప్పారావుగారి పాత్ర ఒకటి చెప్పినట్లు "చెడ్డతలంపు చెప్పిరాదు. ఎక్కణ్ణించో రానక్కర్లేదు. కంటికి కనపడకుండా, మనసులో ప్రవేశించి పొంచి వుంటుంది." ఈవిధంగానే రంగనాథయ్యగారు మానసికప్రవృత్తిలో చెడుగు పొంచివుంది. అదును చూచుకుని అతన్ని ఆవహించి నైతికపతన హేతువయింది. ఈ విషయం తెలియనట్లు అతని వ్యక్తిగతవాదం, సరళే తనను మోసగించప్రయత్నించినట్లు "మోసం మోసం" అని గగ్గోలు పెట్టింది. సరళపట్ల అతను చేసిన అత్యాచారం, నేరాలకు కించపడ్డం పోయి, ఆ అత్యాచారనేరాలను ఆమెపై మోపసాగేడు. సరళ ఆశ్చర్య చకితురాలయింది. కథాంతమందు మనకు కనిపించేది రంగనాథయ్యగారు ఓటమీ కాదు; సరళ విజయమూ కాదు. గత్యంతరం లేక సరళ జీవిస్తున్న సామాజికపరిస్థితులపై మనకు జుగుప్స కలుగుతుంది. మానవజీవితమూల్యాలపై, సమస్యలపై నూత్న దృక్పథం ఏర్పడుతుంది. "మానవుల అవస్థలను తెలుసుకోవాలంటే వారితో లీనమైపోవాలి; కవులు కలసిపోవాలి. కవులకే విశేషాధికారం వుంది. జీవితాన్ని పరిపూర్ణంగా, పరిశీలించాలనే కోరిక న్యాయమైనది" అనే అప్పారావుగారి వాక్యాలు వారిపట్ల సార్థకమయాయి.

సాధారణంగా కథానికరచన మూడు విధాలు; సమాజంలో కనిపించే పాత్రలను తీసుకుని వారి చరిత్రను చిత్రించడం; లేదా ఒక కథానికను అల్లి అందు కనువుగా పాత్రలను మలిచిచెప్పడం; లేదా మనోఫలకంలో కనిపించే

Akella Raghavendra's Online-ias.com

ఒక గమ్యవిషయాన్నో, భావాన్నో, సన్నివేశాన్నో హృదయంగమముగ పరిపోషించడం. మూడుపద్ధతులలోను అప్పారావుగారిది మొదటిపద్ధతి. లైబ్రరీనుంచి పుస్తకాలను తీసుకున్నంతవేగంగా సమాజంలోనుంచి పాత్రలను 'అఖండంగా' చిత్రించి విడిచిపెట్టారు. ఆయన పాత్రలవెనుక ఎంతో సామాజికచరిత్ర వుంటుంది కనుక, వాటిని విశ్లేషిస్తున్నపుడు సన్నివేశాలు, సంఘటనలు పాత్రలచుట్టూ పూలపందిరవలె అల్లుకుపోతాయి. వాస్తవికతకు విరుద్ధమైన కేవల ఊహాజనితపాత్రలసృష్టి ఆయనకు సరిపడనిది. వివిధ స్వభావాలు, ప్రవృత్తులు, మనోచాంచల్యాలు, గుండెస్థైర్యం, వారి రచనలలో ప్రతిబింబితమౌతాయి. తీసుకున్న చిన్న పాత్రకుకూడా కవితాన్యాయం చేయగల పాత్రీకరణ ఆయనిది. గిరీశం, మనవాళ్ళయ్య, శంభయ్యలవంటి హాస్యపాత్రలేగాక, పూర్ణమ్మ, మెటిల్డా, సరళ, మధురవాణి వంటి కరుణరసశబలిత పాత్రీకరణ ఆయనకెలా సాధ్యపడిందో తలచుకుంటే విభ్రమం కలుగుతుంది. ఒకప్రక్క హాస్యాన్ని, మరొకప్రక్క కరుణమును కుడి ఎడమలుగా దక్షతతో నిర్వహించగల సమర్థుడు. ఒకే మూసలో పోసిన అచ్చుబొమ్మలవంటి పాత్రలనుకాక, సజీవ వ్యక్తులుగా ప్రత్యేక స్వభావాల మనుజులుగా రూపొందించి, పాత్రోచిత సంభాషణలతో, లోతులను తాకుతూ, సంభాషణలతో విశ్లేషణను ఏర్పరుస్తారు. పాత్రలు మాట్లాడుతున్నపుడు, మనతో పరిచయస్థులెవరో మాట్లాడుతున్నట్లు, మనంకూడా వారిలో ఒకరమైపోతాము. పాత్రలు తమంతటతామే వెల్లడి అవుతవితప్ప, అందులో రచయితప్రమేయం ఏమాత్రం కనిపించదు. "మీ పేరేమిటి" అనే కథలో కృష్ణమాచారి అటక ఎక్కడం, మనవాళ్ళయ్య గుంపులో బుర్రపెత్తడం, దించడం, తాను గరుడాళ్వారునైతే అగ్నిగుండం త్రొక్కక ఎగిరిపోతాననడం విచిత్రమైనవి. అప్పారావుగారి రచనాశిల్పం సుడులుతిరిగే ఒక అగ్నిగుండం.

స్వస్థానవాతావరణంలోనుంచి జాతీయవాతావరణాన్ని ప్రతిబింబించి, ఇతివృత్తాలకు కావ్యగౌరవం కల్పించి, విశ్వజనీనతను సాధించడం అత్యంతకష్టం. ఇది అప్పారావుగారికి అతి తేలిక. బుద్ధుడి ఆరామం వైష్ణవ క్షేత్రంగా మారిన రామతీర్థందేవాలయం, గిరీశం చేతులువిసురుకుంటూ నడుచుకుపోయే కస్పాబజారు స్థానికవాతావరణసహితాలే అయినా విశ్వజనీనమైనవి. ఆనాడు పతనమౌతున్న సాంఘికవ్యవస్థను, చట్టాన్ని

Akella Raghavendra's Online-ias.com

అందులో యిమడలేని మనుష్యులను నిశితవిమర్శనావాస్తవికదృష్టిని పరిశీలించి చక్కగా చిత్రించడమేగాక, నూత్నలోకపుల ఆవిర్భావాన్ని ఆహ్వానించిన ప్రతిభావంతుడు అప్పారావుగారు. ఆయన వాణిలో నూత్నసంగీతం కృతులుగా వినిపిస్తుంది. నూత్నసంస్కృతి వెల్లివిరుస్తుంది. ఆయన ఆలోచిస్తాడు; ఆలోచించేటట్టు చేస్తాడు.

ఫలహారశాలల్లోని తినుబండారాల పట్టిక, వాటి లక్షణాలన్నిటినీ విప్పి చెప్పలేదు. సూచనప్రాయమైన ఈ ప్రవేశికకూడా అంతే!

— అవసరాల సూర్యారావు

★

Akella Raghavendra's Online-ias.com

# ఏం పేరేమిటి?

దేవుడు చేసిన మనుష్యుల్లారా!

మనుషులు చేసిన దేవుళ్ళారా!

మీ పేరేమిటి!

పురాణములనుగురించి మేము శంకలు వేస్తే, మా గురువుగారు "వెధవచదువు! మీ మతులు పోతున్నాయి. మీరు వొట్టిబౌద్ధులు" అనేవారు.

"బౌద్ధులు యెటువంటివారు. శాస్త్రుల్లుగారూ!" అని రామ్మూర్తి అడిగాడు. రామ్మూర్తి శతపెంకె.

"రేపు ఆదివారంనాడు పువ్వులతోటలో ఉపన్యాసం యిస్తాను; అంతా రండి" అని శాస్త్రుల్లుగారు శెలవిచ్చారు.

ఆదివారం మధ్యాహ్నం నాలుగుగంటలప్పుడు పువ్వుల తోటలో ఒక పరుపుమామిడిచెట్టుక్రింద యిసకలో మేమంతా పాతికమంది కూచున్నాం. మధ్య గావంచా పరచుకుని మాకు అభిముఖంగా శాస్త్రుల్లుగారు కూచున్నారు. నేను బల్లచెక్క తెచ్చి వెయ్యబోతే, "వొద్దురా, మీరంతా క్రిందకూచుంటే, నేను బల్లమీద కూచుంటాన్రా!" అన్నారు. రెండుకొబ్బరి కాయల నీళ్ళు తాగి, తాంబూలం వేస్తూ, శాస్త్రుల్లుగారు బౌద్ధ మతం విషయమై ఉపన్యాసం ఉపక్రమించారు. పదినిముష ములు అయేసరికి, రామ్మూర్తి తనచేతనున్న పుస్తకం విప్పి

Akella Raghavendra's Online-Ias.com

చూచి, "శాస్త్రుల్లుగారూ, తాము శలవిస్తూన్నదంతా సర్వ దర్శనసంగ్రహములోనిదికాదండీ" అని అడిగాడు. ఆశ్చ ర్యపడి, శాస్త్రుల్లుగారు "ఔరా! నీకెలా తెలిసిందిరా? అదేం తప్పుమాకాదుగద?" అన్నారు.

"ఔనండీ."

"ఈ యింగిలీసువాడు ఉద్దండపిండమురా! ఆ రెండో పుస్తకమేమిటో?"

"బుద్ధచరిత్రమండి."

"ఎక్కడ సంపాదిస్తార్రా యీ అపూర్వగ్రంథాలు? యేదీ తే."

శాస్త్రుల్లుగారు పుస్తకం అందుకుని, అతి మధురమైన కంఠంతో చదివి, అర్థంచెప్పడం ప్రారంభించారు.

నాలుగురోజులుపోయిన తరువాత, శాస్త్రుల్లుగారు క్లాసులో యిలా శలవిచ్చారు. "ఒరే యీపుస్తకం చదివిందాకా, బుద్ధుడిమహిమ నాకు తెలియలేదురా, తప్పకుండా యీ మహానుభావుడు శ్రీమహావిష్ణుఅవతారమేన్రా."

ఆ నాటనుంచీ శాస్త్రుల్లుగారు మమ్మలని బౌద్ధులని దూషించడం మానేశారు.

కిరస్తానులమనిమట్టుకు అంటూవచ్చారు. క్రీస్తును, శ్రీమహావిష్ణుయొక్క పదకొండవ అవతారంగా చెయ్యడం సాధ్యంకాక, వొడబడి వూరుకున్నాం.

మా గురువుగారివంటి గురువులు లోకంలో లేరు. చిరకాలం కాశీవాసంచేసి, తర్కశాస్త్రము చదువుకున్నారు. మన దేశంలో అంత తార్కికుడు లేడనిప్రతీతి. శాస్త్రంమాట



Akella Raghavendra's Online-ias.com

కేంగాని, కావ్యాల్లో మంచిరసగ్రాహి. మరి సుగుణసంపత్తికో అంటే, సత్యకాలపుమనిషి అన్నప్పాట, ఆమెనే సత్యకాలపు మనిషి. అంత పాండిత్యం యింత సత్యకాలం ఒక బుఱ్ఱలో యేలా యిమిడివున్నదో, ఆశ్చర్యం !

ఈ జరిగినది పదిసంవత్సరములకిందటి మాట. ఇప్పుడు శాస్త్రుల్లుగారు పించను పుచ్చుకున్నారు. మాలాంటి శిష్యుల శుశ్రూష పొందుతూ, మాకు సంస్కృతగ్రంథాలు చెబుతూ సంతోషిస్తూ, సంతోషపెడుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

నేను వర్తకం చేస్తున్నాను. రామ్మూర్తికి భూములు లావుగావున్నాయి. కొత్తకొత్త మోస్తర్లను వ్యవసాయం చేస్తున్నాడు. ఊటగెడ్డదరిని సీతారామ కోరుతున్న ఒక బ్రహ్మాండమయిన తోటవేశాడు. అవి పువ్వులుకావు, అవి పళ్ళుకావు. తొలిఫలాలు గురువుగారు ఆరగించనిదీ రామ్మూర్తి చెట్టుముట్టడు. ఆ తోటలో విహరించడం గురువుగారికి అత్యానందం. అక్కడనే మేం తరుచు మీటింగులు చేస్తూవుంటాం. వెంకయ్య స్కూలులో మేష్టరు. ఖాయిదా లావుచేసి, తిట్లు తింటూవుంటాడు. మా స్కూలుజట్టులో ఆ రేడుగురం యిక్కడనే వున్నాం. గురువుగారూ, మేమూ కలసినప్పుడల్లా స్వర్గ ఖండం ఒకటి అక్కడికి దిగినట్లువుంటుంది.

ఇక ప్రస్తుతకథ. మా పట్నానికి ఎనిమిదిమైళ్ళదూరంలో రామగిరి అని ఒకవిష్ణుక్షేత్రం గలదు. దాని వర్ణన మరొకమాటు చేస్తాను. ఇప్పటిమట్టుకు మీకు తెలియవలసిన దేమంటే: అక్కడి విష్ణుక్షేత్రం ఆధునికం. ఆ వూరి నల్లకొండల నంతటను శిథిలమైన బౌద్ధకట్టడములు కలవు. అక్కడివారు వాటిని

Akella Raghavendra's
Online-ias.com

పాండవుల పంచ లంటారు. ఈ దేశంలో పాండవులు వుండని గుహాలూ, సీతమ్మవారు స్నానమాడని గుంటలూ లేవు.

ఒక పెద్ద గుహాలోనున్న బౌద్ధవిగ్రహమును శివుడని, దాని ప్రక్కనున్న దేవీవిగ్రహమును గౌరిఅని భావించి జంగాలు పూజచేస్తున్నారు.

ఉండగా ఉండగా కొన్నాళ్ళకి ఒక దొర గుమస్తాల తోను, బిళ్ళబంట్రోతులతోనూ వచ్చి, మెట్టల పడమటనున్న మునరమామిడితోటలో కాంపు ఖణాయించాడు. మరిన్ని వందలకొలది కూలీలనుకూర్చి ఆ కొండలమధ్యనున్న దిబ్బలు తవ్వించడం ఆరంభించాడు. ధనంకోసం తవ్వుతున్నాడని అక్కడివాళ్ళంతా అనుకొన్నారు. కాని విరిగిన ప్రతిమలూ, జిలుగుచెక్కిన రాళ్ళూ, పాతుకుపోయిన పాతకుండలూ, మండలూ బళ్ళమీద పెరికి, ధనంకంటేనూ యెక్కువభద్రంగా యేర్చి పేర్చాడు. ఇవి చూచుటకే మేం వెళ్ళాం.

నేం ఆ వూరు వెళ్ళేసరికి, జంగాలు పూజచేసే పాల రాతిబుద్ధప్రతిమనుగూర్చి వూరంతా కోలాహలంగా వుండెను. ఆ బొమ్మ మేం చూశాం. బహు సొగసైనది. ఇంత తీరైన చిత్రము గాంధార దేశంవైపు తప్ప మరెక్కడా చూడ లేదని దొర మాతో చెప్పారు. దాని పీఠంమీద "యే ధర్మా హేతు ప్రభవా" ఇత్యాది బౌద్ధసిద్ధాంతము సొంపుగా వ్రాయబడి వున్నది. దొరగారు దానిమీద కన్ను వేసి "ఇస్తారా?" అని అడగగా, శైవులలో పెద్దలు "ప్రాణముల నయినా యిత్తుముగాని, దానిని యివ్వజాలము" అనిరి. దొర గారు నలుగురితో సాయిలాపాయిలాగా తిరిగేవారు గనుక

Akella Raghavendra's Online-ias.com

మర్యాదగా జవాబు చెప్పారు. మరివకర్కైతే, కథ చాలాదూరం వెళ్ళివుండును. దొరగారు అంతటితో ఆ ప్రయత్నం మానుకున్నారు.

ఇలావుండగా ఒకనాటి రాత్రి పూజచేసి జంగం శరభయ్య ఆ ప్రతిమను పెకిల్చి, కొంపోయి, దొరగారికి రెండు వందలికి అమ్మజూపాడు. "దొంగతనంగా తెస్తివి పుచ్చుకోజాలను" అని దొర తనకు మాటరాకుండ వుండగలందులకు వూరి పెద్దలకు కబురుపెట్టాడు. ఏమిటి, యీ దొర బుద్ధి తక్కువా అని శరభయ్య కొంత ఆశ్చర్యపడి, దొర కొంచెం కనుజాటు కాగానే, మెట్టలవైపు పరుగుచ్చుకున్నాడు. నాటికీ నేటికీ మరి పికరు లేదు.

శాయన్నభక్త గారి యింట బసచేసి, ఆవూళ్ళో నేం మూడుకోజులున్నాం. శాయన్నభక్త మా గురువుగారి దగ్గర కొన్నాళ్ళు తర్కం చదువుకున్నాడు. మంచిసాహిత్యం కద్దు, కొంచం కవిత్వంకూడా అల్లుతాడు.

మూడోనాడు రాత్రి భోజనంచేసుకుని, డాబామీద నలుగురమూ కూచున్నాం. చిన్నగాలి రేగి, తోటలో కొబ్బరి మట్టలు అల్లాడడం ఆరంభించాయి. ఎదట దేవుడికొండ బ్రహ్మాండమైన మహాలింగంవలె చీకటిని చీల్చుకుని మిన్ను ముట్టి మనిషియొక్క అత్యల్పతను సూచించుచు, యేదో చెప్పరాని చింతను, భీతిని మనస్సులకు కలుగజేయుచుండెను. దేవతలు పూజచేసిన దివ్య కుసుమములవలె చుక్కలు శిఖరము చుట్టు చెదరి వెలిగెను. మా మనస్సులు గతకాలమునాటి స్థితిగతులనుగూర్చిన ఊహలతో నిండియుండెను. తలపోసి, తల

Akella Raghavendra
Onlinejas.com

పోసి ఆనాడు యీ స్థలం యెలావుండేనో, బౌద్ధులు యేమేం చేసినారో అని నేనంటిని.

"ఆ పీనుగులు మనలాగే యేడుస్తూవుండేవారు. మన కంటె అధ్వానంగా వుండేవారు" అని సున్నితమైన తలంపులు బెదరి చెదిరే పెళుసు గొంతుకతో వెంకయ్య అరిచాడు. నాకు కళ్ళు మొయ్యా కోపంవచ్చి, "నీ అమూల్యమైన వూహాలతో నువ్వు ఆనందించరాదా? నా తలలో నే కల్పించుకున్న బౌద్ధ ప్రపంచమును పెటుకుమాటలాడి యేల కలతపరచెదవు?" అని అడిగాను.

"కాని" శాస్త్రుల్లుగారు అన్నారు: "బుద్ధుడు విష్ణ్వవతారంగదా? ఈజంగాలు శివుడని యేల పూజచేస్తున్నారా?" అని శంక వేశారు.

శాయన్న భుక్త పొడుండబ్బీ తీసి, పెద్దపట్టుపీల్చి గావంచాతో ముక్కు తుడుచుకొని 'ఒక కథ వుంది' అన్నాడు. కథంటే శాస్త్రుల్లుగారికి సరదా. 'అయితే చెప్పు, అన్నారు.' చెవినొగ్గి విన్నాం. ఇదీకథా:

"ఈ గ్రామంలో శైవ వైష్ణవమతాలకు వైరం చిరకాలంనుంచీ కద్దు. శివమతానికి మొనగాడు జంగం శరభయ్య, అనగా యిప్పుడు పారిపోయిన పూజారే. మొన్న ప్రతిమను పెరికి పలాయనం అయిందాకా అతగాడు సాక్షాత్తు నందికేశ్వరుడి అవతారమని; రాత్రులు గుహయెదుట వృషభరూపమై మేస్తూవుంటాడని యిక్కడ జంగాలకూ దేవాంగులకూ నమ్మకం. ఇప్పుడైనా ఆ దొర కిందటిజన్మలో పరమ మాహేశ్వరుడౌటచేత ఆ విగ్రహమును కోరినాడనీ, భక్తవాత్సల్యంచేత శివు

Akella Raghavendra
Online-ias.com

డిచ్చిన శలవును అనుసరించే శరభయ్య విగ్రహాన్ని పెకుక్కు-వెళ్లాడనీ, డేరానుంచి పారిపోవడంలో వృషభరూపం ధరించి రంకెవేసి మరీ దాటేశాడనన్నీ, ఒక వార్త అప్పుడే అతని శిష్యులు పుట్టించారు. రేపో, నేడో వీరాసనం వేసుకుని, బక ధ్యానంచేస్తూ కొండమీదనో, గోపురముమీదనో ఆవిర్భ విస్తాడు. బాజాబజంత్రీలతో వెళ్ళి ఉల్లభంబట్టి తోడ్కొచ్చుకు వస్తారు. ఆపైని కంసాలి వీరయ్య (వీరణాచారి అని పిలిస్తేనే గాని కోపగిస్తాడు) ఆ కథకి చిలవలూపలవలూ కల్పించి ద్విపద కావ్యం రచించి అచ్చువేస్తాడు. ఆ యుభయుల కీర్తి దిగ్దంతులకు వెల్ల వేస్తుంది !

"ఔరా ! వీళ్ళ మూఢభక్తి ! ఈ ప్రపత్తి పండితులకు వుండదురా ! వీళ్ళది యేమి అదృష్టం !" అని గురువుగారు అన్నారు. ఆపైని వెంకయ్య యేమో అనబోతే, చేతితో నోరు అడ్డాను. "ఎవరి అభిప్రాయం వారు చెప్పకుండా నీశాసనం యేమిటి ?" అని అడిగాడు. మాటాడవద్దని చై సౌజ్ఞ చేశాను. శాయన్నభుక్త తిరిగీ యెత్తుబడిచేశాడు.

"అవును, తాము శలవిచ్చినట్టు పామరులకువుండే గాఢ భక్తి పండితులకు వుండదుగాని, యీ మూఢభక్తి ఒకప్పుడు ప్రాణాంతం తెస్తుంది; అదే చెప్పబోవుచున్నాను వినండి :"

"నేనూ ఆమాటే చెప్పబోతే చెప్పనిచ్చాడు కాడు" అని వెంకయ్య అన్నాడు. "అవును, నీకంటూ తెలియనిసంగతి లేదు, మరి వూరుకో" అన్నాను.

"శివస్థలంయొక్క ఉత్పత్తి మీకు తెలియనే తెలుసును. పూజారి శరభయ్య చాలా కథకుడౌటచేతను, వీడి

Akella Raghavendra's Online.ias.com

రోజుల్లో శివస్థలానికి మిక్కిలిగా వైభవం కలిగింది. చుట్టుపట్ల గ్రామాలవాళ్ళందరూ మొక్కుబళ్ళు చెల్లిస్తారు. ఉత్సవపు రోజులలో పెద్ద జాతర్లు సాగుతాయి. మరిన్నీ యిక్కడి దేవాంగులు కలిగినవాళ్లు. జంగంపాడు యావత్తున్నూ, దేవర పేటానున్నూ శరభయ్య మాటమీద నడుస్తారు. ఈ గ్రామంలో వుండే విష్ణుస్థలం రెండువందలయేళ్ళక్రిందట యీదేశం యేలే ఒక మహారాజు కట్టించి రాగభోగాలకు నొక గ్రామం స్వామికి సమర్పణచేశారు. అప్పటినుంచి రంగాచార్యులుగారి కుటుంబస్తులే యీ స్థలానికి ధర్మకర్తలై వుంటూ వచ్చారు. ఈయన యిద్దరు ముగ్గురు వైష్ణవులను జీతమిచ్చి వుంచి, వాళ్ళచేత మిక్కిలి భక్తిశ్రద్ధలతో స్వామివారి కైంకర్యం జరిపిస్తూ వున్నారు. రంగాచార్యులుగారు బహు యోగ్యులు. ఆయన యొక్క సంస్కృత సాహిత్యం మీరు చూడనే చూశారు. ద్రావిడ వేదములలోకూడా గట్టివారని ప్రతీతికద్దు. ఆయన కొమాళ్ళు కృష్ణమాచార్యులుకూడ సంస్కారేగాని విశేష ప్రయోజకుడు కాడు. ఆయింటికి వెలుగు తెచ్చినది యీకృష్ణమాచార్యులు భార్య నాంచారమ్మ. ఆమె తల్లీ తండ్రీకూడా పండితులౌటచేత ఆంధ్రగీర్వాణములయందు మంచి జ్ఞానం సంపాదించింది. పురాణం ఆ యిల్లాలు చదివినంతశ్రావ్యంగానూ, రసంతోనూ యెవరూ చదవజాలరు. రూపమూ, రూపానికి సదృశమైన గుణసంపత్తీ కలదు. ఆమెకు ఒక కుమార్తె, ఒక కుమారుడున్ను; ఇల్లూ, దేవాలయంకూడా ఆమే చక్కబెట్టుకుంటూారు."

"ఇది కవిత్వమా, నిజమా!" అని వెంకయ్య అడిగాడు.

"మాకూ వాళ్ళకూ రాకపోకలుగలవు. నా భార్యా చెప్పినమాటలు నే చెబుతున్నాను. ఆమె పురాణం చదవడం చెవులారా విన్నాను. మీకు వినడపు అభిలాష వుంటే, రేపటి దాక వుండిపోండి...విష్ణుస్థలంయొక్క స్థితి ఇది. గాని, అయ్యావార్లంగారు మతసంబంధమైన జట్టీలలో యెన్నడు జోక్యం కలుగచేసుకోవడంలేదు. వైష్ణవపక్షానికి కెప్తాను సాతాని మన వాళ్ళయ్య. అనగా రోజూ పొద్దున్న ఉపాదానానకు వచ్చి, స్తోత్రపాఠాలతో పెణకయెగరగొట్టేస్తాడే; అతగాడే. ఒకనాడు తెల్లవారగట్ల కలక్టరుగారు గుఱ్ఱమెక్కి వస్తూండగా గ్రామ పొలిమేరను మనవాళ్ళయ్య యెదురై, పెళపెళమని శ్లోకంయెత్తి బడిచేసేసరికి, ఇతని స్థూలకాయం, బత్తెనామాలు, రాగి ధ్వజం, కోలాహలమూ చూసి గుఱ్ఱం బెదిరింది. కోపంవచ్చి కలక్టరు అయిదురూపాయలు జుల్మానా వేశారట. ఈ కథ శుద్ధాబద్ధం అని, తనచేత శ్లోకాలు చదివించి దొరగారు అయిదు రూపాయలు ప్రెజంటిచ్చారనీ, అవిపెట్టి కొత్త వ్యాయవారపాత్ర కొన్నానని మనవాళ్ళయ్య చెబుతాడు.

౨

శైవులలోవున్న ఐకమత్యం వైష్ణవుల్లో లేదు. సాతాన్లు చాలమంది మనవాళ్ళయ్య శిష్యులే. అయినప్పటికి కొందరు మట్టుకు అతను అవతారపురుషుడని చెప్పరు. అతనంటాడు— "శరభయ్యో వృషభావతారమైనప్పుడు, నేను గరుడాళ్వారి పూర్ణావతారం కాకపోతే కాకపోవచ్చునుగాని, వారియొక్క

Akella Raghavendra's Online-ias.com

అత్యల్పాంశవల్లనైనా జన్మించివుండకూడదా? గరుడాళ్వారి నఖములయొక్క తేజస్సు నాయందు ఆవిర్భవించి వున్నది. కాబట్టే శరభయ్యను యిలా చీల్చి పేల్చుతున్నాను" అని.

అయ్యావార్లంగారికి ఒకమాటు యీమాట చెవినోక గట్టిచీవాట్లుపెట్టారు. ఆ చీవాట్లు తిని పైకివచ్చి, "యీబ్రాహ్మలదీ జ్ఞానమూ కాదు, అజ్ఞానమూ కాదు. కడజాతి మనుష్యులే భక్తిప్రభావంచేత ఆళ్వార్లు అయివుండిరికదా. ఇంతకాలవారయి రాముడిధ్వజమును జయప్రదంగా మోస్తూ, శైవ సంహారంచేసిన నేను శ్రీమద్గరుడాళ్వారి నఖాగ్రాగ్రంయొక్క అవతారం యేలకాను? గరుడాళ్వారికి నఖములు పెరిగి, ఖండన ఐనప్పుడూ ఆముక్కలు నావంటి భక్తులుగా ఆవిర్భవించి పర మత సంహారం చేస్తవిగాని, వృథాగా పోనేర్చునా? పట్టి మాట!" అన్నాడు. "ఔరా! యేమి మూర్ఖత! యేమి అహంభావము! యీ అజ్ఞులా అవతారపురుషులు? ఇలా అన్నందుకు వీళ్ళతలలు పగిలిపోవురా!" అని గురువుగారు అన్నారు.

"శాస్తుల్లుగారూ, పాతకాలపువాళ్ళైతే, వీళ్ళే అవతారాలయిపోదురు. వీళ్ళపేరట బొమ్మలునిలిపి దేవాలయాలు కట్టి, మనమే పూజిస్తుం. మరి బుద్ధుడు అలాంటి మనిషేగదండి" అన్నాడు వెంకయ్య.

"చాకిబట్టకి సముద్రానికి సాపత్యం తెస్తివి" అన్నారు గురువుగారు.

"అన్నమాటకల్లా వ్యాఖ్యానం చేస్తేనేగాని వూసు పోదురా!" అని నే అన్నాను.

Akella Raghavendra
Onlinelas.com

"ఈవూరి నాయకులు స్తోమం కలవాళ్ళు. అందులో సారధినాయుడు లక్షాధికారి. అతని బావమరిది రామినాయుడు గ్రామమునసబు. కొంచం ధూర్తా, నిషాబాజీన్నీ - భోజన ప్రియుడు. ఈ తాలూకాలోకల్లా పెద్దసారాదుకాణం యీ వూళ్లోనే వుంది. దాన్నిబట్టి యీ వూరి యోగ్యత మీరు వూహించుకోవచ్చును.

నాలుగు సంవత్సరముల క్రిందట యిక్కడికి దక్షిణ దేశంనుంచి ఒక అయ్యవార్లంగారువచ్చి, సారధినాయుడికీ, ఇంకా మరికొందరు నాయకులకూ, చక్రాంకితం చేసి, వైష్ణవ మిచ్చారు. ఆనాడు మునసబు రామినాయుడు రామస్వామివారి ఆలయంలో తూ:పట్టు పులిహోరా, వైష్ణవమూ ఏకకాలమందే గ్రహించాడు. నాటికీ నేటికీ రెంటియందూ ప్రపత్తి యేకరీతి గానే వుంది; అప్పటినుంచీ సారధినాయుడు ద్వాదశి ద్వాదశికి స్వాంవారికి విరివిగా రాగభోగాలు నడిపిస్తున్నాడు. ద్వాదశి అంటే రామినాయుడికి పెద్ద పండుగ.

నాయళ్ళంతా వైష్ణవం పుచ్చుకొని శివకోవెలవైపు తిరిగి చూడకపోవడం శరభయ్యకు కంట్లో మిరపకాయలు రాసు కున్నట్టు వుండెను. ఆలోచించి ఆలోచించి ఒక యెత్తు యెత్తాడు.

ఆ రోజుల్లో హైదరాబాదురాజ్యంనుంచి శివాచార్లు కొందరు దేశసంచారార్థం యీ ప్రాంతానికి వచ్చారు. మరి రెణ్ణెల్లనాటికి పీఠంతోనూ, ప్రభలతోనూ, దుంజలతోనూ పెనుప్రళయంగావచ్చి యిక్కడికి దిగబడ్డారు. రోజూ అర్ధరాత్రి వేళ శివార్చన చేసేవారు. ఆ సమయంలో శంఖాలు, జయ ఘంటలు, ఢమామీలు వీటిధ్వని పామరుల మనస్సులో భయో

త్పాతం పుట్టించేది. ఈ నల్లరాతికొండలో ఆ ధ్వనులకు ప్రతి ధ్వనులు కలిగి, కోలాహలంగా వుండేది. ఈ అట్టహాసంతో వైష్ణవం పుచ్చుకున్న ఒక్కొక్క నాయడే నామాలకి నామం పెట్టి విభూది రుద్రాక్షధారణం చెయ్యడం ఆరంభించాడు. వచ్చిన పదోరోజున శివాచార్లు గుండం దొక్కటానికి పెద్ద ప్రయత్నాలు చేశారు. సారధినాయణ్ణి కదిలించడవే వాళ్ళ ముఖ్యప్రయత్నంగా వుండెను. అదివరకే సారధి నాయడికి శివమతంవేపు తూగు లావాయెను. గుండం తొక్కడం చూసిన తరువాత సారధినాయడు సిద్ధాంతంగా శైవం పుచ్చు కుంటాడని అంతా నమ్మారు. అందుచేతనే శైవుల్లో మొనగా ళ్ళంతా రుంజలతో సారధినాయడి యింటికి వెళ్ళి చాలా కైవారంచేసి, వుత్సవం చూచుటకు రాకతీరదని పిలిచారు.

ఈ మాట చెప్పగా, అయ్యవార్లంగారు యేమన్నా రంటే "రాముడి ఆజ్ఞ యేలావుంటే అలా జరుగుగాక. వైష్ణవుడు శైవుడు కావాలని కోరితే అడ్డి యేమికార్యం? కాక కాశీలో మృతిపొందినవారికి శివుడేకదా తారకమంత్రోపదేశం చేస్తాడు. గనుక యీ జన్మలో పరమశైవుడైనవాడికి, వచ్చే జన్మలో తారకమంత్రోపదేశం చేసి, ముక్తి యివ్వకపోతాడా? ఏమత మైనా ప్రపత్తివున్నవాడికి త్రోవవుంది. అదిలేకుంటే, వైష్ణువు డైనా కార్యం లేదు." సాతాన్లకి అయ్యవార్లంగారి ఉదాసీనత చెయి విరుచుకున్నట్టు వుండెను.

"ఈ బ్రాహ్మడికి వైష్ణవాభిమానం తక్కువ; గనక మనం విజృంభిస్తేనేకాని వైష్ణవమత ప్రభావానికి అగౌరవం వస్తుం"దని మనవాళ్ళయ్య ప్రగల్భించి, శివాచార్లు గుండందొక్కే నాటి

రాత్రి రెండుజాములప్పుడు, కోవిలయెదటి రావిచెట్టుక్రింద పెద్ద మీటింగు చేశాడు. సాతాన్లు నాయలూ వొందలికి జమ్మ అయినారు; అందులో యోధులు దుకాణంలో రహస్య సేవ సేవించి, ఒక్కొక్కరే దిగబడ్డారు. అంతట మనవాళ్ళయ్య చెట్టు మొదటి రచ్చరాతిమీద వంగి నిలచి, గెడ్డము కింద వక కఱ్ఱ ఆనుకుని, యేమని పలికెను: "పరమ భాగవతోత్తముల్లారా! వింటిరా? ఈ శైవులయొక్క రాక్షసమాయలో పడి అప్పుడే చాలామంది నాయలు నైకుంఠానికి పోయే రాజమార్గమైన వైష్ణవమతం విడచి, అంధకారబంధురమైన శైవమతంలో కూలి పోయినారు. ఇక మన పరమమిత్రుడున్నూ, భక్తాగ్రేసరుడున్నూ అయిన సారథినాయణ్ణి మాయగమ్మి తమలో బడ వేసుకొనుటకు యిప్పుడు విపుల ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాత్రి అతడు వెళ్ళి శైవుల ఘోరకృత్యములు చూసెనా, మరి మనవాడు కాడు. గనుక అతన్ని కాపాడి, శ్రీమహావిష్ణుయొక్క మహిమ ప్రజ్వలింపచేసేసాధనం యేమిటో తాము అంతా ఆలోచించండి. సారధినాయుడు యీ రాత్రి అక్కడకు వెళ్లకుండా ఉపాయము కల్పించడము మన కర్తవ్యమని నా అభిప్రాయము."

ఎలాగంటే, యెలాగని నలుగురూ తలపోయుచుండగా, రామానుజయ్య లేచి నిలిచి అన్నాడు: "దీని కింత ఆలోచనేలా? యేమి? వాళ్ళు చేసేపని మన వేలచేయరాదు? రామ భక్తుడైన శివుడికే అంత మహిమ వున్నప్పుడు, సర్వేశ్వరుడైన ఆరాముడికి అంతకన్న వెయ్యిరెట్లు మహిమ ఉండకపోయీనా? గనుక, నా సలహా యేమిటంటే, శ్రీమద్గరుడాళ్వారి అవతార



Akella Raghavendra
Online-ias.com

మైన మనవాళ్లయ్యా రాసిధ్వాజం చేతపట్టుకొని నాగాయుగం పఠిస్తూ గుండం తొక్కేసరి. శివ వైష్ణవ మతాల తారతమ్యం లోకానికి వ్యక్తంకాగలందులకు శివాచార్లు గుండంకంటె మరి బారెడుఆస్తి లావుచేసి, యీ చెప్పుకుంటే యీ క్షణ మందు బ్రహ్మాండమైనగుండం తయారుచేస్తాను. ఇందుకు అభ్యంతరం చెప్పేవాణ్ణి వైష్ణవుడని భావించను."

చీకట్లో యెవరికీ కానరాలేదుగాని, మనవాళ్లయ్యా నోరు వెళ్లబెట్టాడు. నలుగురూ "బాగుంది! బాగుంది!" అనే సరికి అతని ప్రాణాలు యెగిరిపోయినాయి. ఒక్క నిమిషం ఆలోచించి అన్నాడు: "అన్నల్లారా! తమ్ముల్లారా! పరమభాగ వతోత్తముల్లారా! రామానుజయ్యా నన్ను ఆక్షేపణ చేస్తు న్నాడు. నేను పడవలసిందే? ఈ శరభయ్యేవచ్చి తానువృష భావతారవని నిక్కి నీలుగుతున్నాడుగదా? మనం దెబ్బకిదెబ్బ తీదాం అని కేవల వైష్ణవాభిమానంచేత, నేను గరుడవేషం వేశానేగాని, ఇంత భారమైన శరీరంతో నేను గరుడాళ్వారిని యెన్నడూ కానేరనే! ఆమాట నాకు తెలియదా? రామాను జయ్య అయితే, చులాగ్గా డేగలా వున్నాడు గనక, అవశ్యం అతగాడే గరుడాళ్వారి అవతారం. అతణ్ణి గుండం తొక్క మనండి. నేనుగానీ నిప్పుల్లో కాలుబెట్టానంటె గజం లోతు కూరుకుపోయి చస్తాను. రామానుజయ్యా తేలిగ్గా వున్నాడు; అంటీ అంటనట్టు చపచప అడుగేసుకుపోతాడు. అన్నల్లారా! న్యాయం ఆలోచించండి" అనేటప్పటికి రామానుజయ్యా సన్న సన్నంగా జారాడు.

రామినాయుడు జట్టుకొని అన్నాడు: 'రావఁణ్ణోనికి మఱుమం వుందా, లేదా? వుందా, యీ యేపాలుమాని తిన్నగా గుండం దొక్క'. ఆ మాట విని, మనవాళ్ళయ్య మొహం జామాలంగి. రామానుజయ్యలాగ మందలో జొచ్చి మాయవోఁదాఁవంటే, చీమా దోమా కాడు. పది యిరవై మణుగుల పట్టు. "హా దైవమా! నేను ఒక్క అరగడియ గరుడాళ్వారినే అయితే, యెక్కటికైనా యెగిరి ప్రాణం దాచుకుందును గదా?" అని అనుకున్నాడు.

'ఏం, పల్లకుంటావేం?' రామినాయుడు పొడవడం ఆరంభించాడు; "అల్లాండం బెల్లాండం అని తెల్లారకుండంగ వొచ్చి, తెగ అరుస్తావుగదా? ఆ ముక్కలన్నీ మావంటోళ్లని బెదిరించి, కూరా నారా లాగడానికేనా? ఆటి మయమం యే కాసింతైనా కద్దా?"

మనవాళ్లయ్య సిట్టాప్ప విడిచి, రామానుజులను స్మరించి యిట్లాఅన్నాడు: "రామినాయుడన్నా! నువ్వూ నేనూ చిరకాలమునాటి నేస్తులం. నువ్వు గన్నవరుమెంటువారి తరఫున మునసబీ అధికారం చాలా కాలవాఁయి చలాయిస్తున్నావు. యుక్తాయుక్తం యెరిగిన మనిషివి. అవునుగాని, వైష్ణవ మతం యొక్క ఆధిక్యత అనుపర్చాలంటే ఆ శరభయ్య చేసే తక్కువ పనా, నన్ను చెయ్యమంటావు? 'పృథివ్యాపస్తేజో వాయురాకాశాత్' అన్నాడు. విష్ణుభక్తుడైనవాడి కర్తవ్యం ఉత్తమోత్తమం. పృథివీ అనగా భూమిమీద నడవడవేఁ. పంచభూతములలో మరి ఒక భూతంమీద వైష్ణవుడన్నవాడు అడుగేసి నడవనే కూడదు. అంతకు ఒక వీసం తక్కువ ఆపః అన్నాడు;

Akella Raghavendra Online-ias.com

అనగా నీట్లో ఉరకడం ఒకపాటి కర్తవ్యం గావచ్చు. అథవా థమం అగ్గితొక్కడం గనక, మీరు యావన్మందిన్ని యిప్పుడే నా వెంటరండి. ఈ సశీఘ్ర సమయంలో శ్రీ మహావిష్ణు నామ స్మరణచేసి అమాంతంగా సీతాగుండంలో వురుకుతాను. అప్పట్లో నా మహిమ మీకు మీకు తెలియగల్దు.'

రామినాయడు దగ్గరకువచ్చి, మనవాళ్లయ్య చెయి పట్టుకుని గట్టిగా నొక్కుతూ అన్నాడు: "యిన్నావా వైష్ణవోడా, మా ఇయ్యంకుడు సారథినాయడు జంగపాళ్లలో కలిసిపోతే, దోదసి పులియోరి, శక్కరపొంగళం పోతాయి, ఆ మాట నీకూయెరిక, నాకూయెరిక. నీవు సీతమ్మగుండంలో ఆనపకాయ తుంబలాగ తేలి, యీతలాడితే. నీమయిమం ఆడొప్పుతాడా? యెరికపెట్టికబుద్ధి మానేసి, మావాడు రెండు కళ్లతో సూస్తుండగా, అల్లాండం బొల్లాడం అంటూ అగ్గి దొక్కు!"

"సగే, నేస్తం. నీకభిప్రాయం ఆప్రకారం వున్నట్టయితే అలాగే కానియ్యండి. శ్రీమహావిష్ణువుయొక్క మహిమ నిలబెట్టడానికి అగ్గితొక్కుతానా, తొక్కిచూస్తానా? ఇప్పుడు చాలా రాత్రైంది; యిళ్లకిపోయి పరుందాం. రేపు యీ వేళప్పుడు యీస్థలంలోనే బ్రహ్మాండమైనగుండం చేసి, దండహ్యామానమైన ఆ గుండం తొక్కి, వైష్ణవమతప్రభావం కనపరుస్తాను. అప్పట్లో ఆ గరుడాళ్వారే, నన్ను ఆవహించి, అంత గుండమునూ చెంగున ఒక్కదాటున దాటిస్తారు."

"ఆ పప్పు వుడకదు; ఈ రాత్రి మావాడు జంగపాళ్లలో కలిసిపోతే, రేపు నువ్వుదాటేం? దాటకేం? ఆదాటే దాటేదో.

Akella Raghavendra's
Online-ias.com

యీయాళ ఆళ్ళ గుండంలోనే ధాటు! రాండోస్సి – యీ వైష్ణ వోణ్ణి మోసుగెళ్ళి గుండం తొక్కిద్దాం' అని రామినాయడు అనేసరికి, నలుగురు నాయలు మనవాళ్ళయ్య రెక్కలుపట్టుకుని రచ్చరాతిమీదనుంచి కిందికి దించారు.

మీరి వచ్చిందని మనవాళ్ళయ్య ఒక యెత్తుపన్నాడు. "ఆగండి, ఆగండి; గుండం తొక్కవలసివచ్చినప్పుడు, అందుకు కావలసిన పరికరమంతా కూర్చుకోవద్దా? – లేకుంటే, కట్టు గుడ్డలతో గుండంలో పడేసి, వాళ్లు తెగ్గాలుస్తారా? ఆ శివా చార్లు వీరభద్రవిగ్రహం చేతబట్టి, మంత్రాలు పఠిస్తూ, శంఖ ధ్వనికి వీరావేశంపుట్టి గుండం తొక్కుతారు. ఆలాగే శ్రీ రామస్వాంవారి తాలూకు ఉత్సవ విగ్రహం వొకటి నా నెత్తిని కొడితేగాని యేలా చస్తాను? గరుడాళ్వారు అయినా యెప్పుడూ పెరుమాళ్వారిని వీపున మోసుకునే బయల్దేరుతారు; గాని ఒట్టినే రెక్కకదపరు. మీా రెరుగరా?" అనేటప్పటికి, సారధినాయడు 'ఆ మాట నిజమేరా యిగ్గరవిస్తాడు; అయ్యవోర్ని తెలుపుకు రండోస్సి' అన్నారు.

నల్గురు నాయలు పక్కనున్న అయ్యవార్లంగారి ఇంటికి వెళ్ళి పైమీద గుడ్డ అయినా లేకుండా ఆయనను మోసుకు వచ్చి రావిచెట్టుకింద రచ్చరాతిమీద కూచోబెట్టారు. ఈ గడబిడ కనిపెట్టి కృష్ణమాచార్లు అటకెక్కి దాగున్నాడు.

Akella Raghavendra
Online-ias.com

# 3

అతి వినయమును నటిస్తూ మనవాళ్ళయ్య రంగాచార్యులుగారికి ప్రస్తుతాంశము విన్నవించి, ఉత్సవ విగ్రహమును యిమ్మని వేడాడు.

రంగాచార్యులుగారు అన్నారు: 'ఓరి మూర్ఖుల్లారా! మీకు మతులు శుభ్రంగా పోయినాయర్రా? ఈ గుండం తొక్కడమనేది గర్హ్యమైన తామసన్యాసారము. వైష్ణవమత నిషిద్ధము. మన గ్రంథాల్లో యెక్కడా యీ ప్రక్రియ లేదు. గుండం తొక్కడానికి ఒక విధీ, మంత్రం యేడిస్తేనా?

'శక్కరంగోటి వాళ్ళంతా తొక్కడానికీ మంతరం కావ్లా! అట్టే మాటలు తెలవియ్యక, ఆ యిగ్గరహేదో సాత్తానోడి కియ్యండి' అని రామినాయుడు అడిగాడు.

'ఛీ పొండి! మూర్ఖుల్లారా! నేను యిచ్చేది లేదు. ఉత్సవ విగ్రహములు శూద్రులు ముట్టుకోవలసినవి కావు. ముట్టుకుంటె కళ్లు పేలిపోతాయి.'

అని రంగాచార్లుగారు అనేసరికి, మనవాళ్లయ్య 'బతికానురా దేవుడా!' అనుకొని, సారథినాయుడితో 'చూశావా నేస్తం! ఆమాట నిజమే! నేను ఉత్సవ విగ్రహములు ముట్టుకోకూడదు; అందుచేత యిప్పుడు కర్తవ్యం యేమిటంటే ఆ విగ్రహం పట్టుకొని అయ్యవార్లంగారే గుండం దొక్కవలసివుంటుంది. ఆ ఆధిక్యత అనేది వారికే వుండవలసినది.'

మునసబు, 'ముసలాయన యిగ్గరాల్టుకుని గుండం తొక్కేదేటి! సిన్నసామిని లెగదీసుకెళదాం రండహె' అన్నాడు.



Akella Raghavendra's Online-ias.com

"వాడికేటికైన వెళ్ళకండి. మా బాగే! వుత్సవవిగ్రహాలు పట్టుకొని నేనే గుండం తొక్కుతాను. మా నాయుడు పట్నం వెళ్ళాడు. వూళ్ళో లేడు" అని రంగాచార్యులుగారు అన్నారు.

"అయితే లెంపలోయ్!" అని మనవాళ్ళయ్య బొబ్బ వేశాడు.

అంతట ఆ రావిచెట్టుమానుచాటునుంచి గప్పున ఒక వెలుతురు పుట్టింది. అందరూ భీతిల్లారు; నిషాలు దిగజారి జొచ్చాయి. వెంటనే మాను వెనకనుంచి ఒకచేత కరదీపము, రెండవచేత సూరకత్తి పట్టుకుని వుంగరాలజుట్టు గాలికి తూగులాడుచుండగా, నిబ్బరంగా అడుగు వేసుకుంటూ వచ్చి, నాంచారమ్మ మామగారిపక్కను నిల్చి, ఆయన రెక్కలుపట్టుకుని వున్న నాయలవంక బాకు మొనజూపి "ముష్కరులారా! యీ పరమ పవిత్రమైన బ్రాహ్మణ్ణి వొదుల్తారా, బాకుకు బలి యిచ్చేదా?" అని అడిగినది.

హఠాత్తుగావచ్చిన యీ వీరరూపమును చూచి అందరి ధైర్యాలూ అడుగంటాయి. అయ్యవార్లంగారిని పట్టి నిలిచిన నాయులు బెదిరి దూరం సాగారు. అంతట ఆమె చేతిదీపం రచ్చరాతిమీద వుంచి, 'నీ కేం కావా'లని మన వాళ్లయ్యను అడిగింది. మనవాళ్లయ్య రెండడుగులు వెనక్కి వేసి తన కేమీ అక్కర లేదన్నాడు.

'నీకు ఉత్సవమూర్తులు కావలెనంటివే?'

'నా కెందుకు తల్లీ, అపవిత్రుడను! వాటిమెత్తు బంగారం కరిగియిస్తే నాకు అక్కరలేదు. రామినాయుడు యేమో కొంచం...'



Akella Raghavendra's Online-ias.com

ఆమె అటునించి యిటుతిరిగి, రామినాయడని నిస్సా
కారంగా చూస్తూ, 'నీ కేం గావాలి, మునసబు నాయడా' అని
అడిగింది.

మొహం వొంచి, రామినాయడు తన కేం అక్కర్లేదని
పైకిచెప్పి 'ఆడదాయితో యవడు మాటాడగల్డు' అని గొణుగు
కున్నాడు. రామినాయడి పెళ్లాం గయ్యాళి.

నాంచారమ్మ: 'యెవరికీ యేమీ అక్కరలేకుంటే,
యీ ముసలిబ్రాహ్మణ్ణి వొంటిమీద బట్టయినా లేకుండా
నిద్దరమంచంమీంచి యెందుకు యీడ్చుకువస్తిరి? ఎవరూ
మాటాడరేం?'

రామినాయడు కొంచెం ధైర్యం తెచ్చుకొని 'ఆడదా
యితో మాటలకంటే సాల్లేంగాని, యీ రాత్రికడ ఆ జంగ
పోల్లు శివుడు పేరుజెప్పి గుండం తొక్కుతారుగదా, మన
రామస్సోంవోరపేరు జెప్పి మనంకూడా గుండం దొక్కకుంటే
మన పెండెం యిరిగిపోదా?'

నాంచా: నువ్వేల తొక్కరాదూ?

మున: నాకు మంతరం, మాయా యెరికిలేదే! అంద
కనే సాతానోణ్ని తొక్కమన్నాను.

నాంచా: (మనవాళ్లయ్యతో) నువ్వెందుకు తొక్క
కూడదూ?

మన: అమ్మా యీవేళ యేదో నాప్రారబ్ధంచాలక
యీ మీటింగు తలపెట్టాను. బుద్ధి గడ్డితిన్నది; యిదిగో
లెంపలు పడపడ వాయించుకుంటున్నాను. తల్లీ నన్ను యీకా
డికి వొదిలివేస్తే శ్రీరంగం వెళిపోతాను. ఈ నాలుగువూళ్ల

Akella Raghavendra's Online-ias.com

పొలిమేరనూ నేనంటూ తిరిగీ కనబడితే, నా నెత్తిమీద పెద్ద పిడుగు పడిపోవాలి.

నాంచా : నీకు కొండంతగుండె వుంది. (రామినాయుడుతో) మునసబునాయుడా, నీ వియ్యంకుడు సారథినాయుడు విరిగిపోతే, ద్వాదశి ద్వాదశికీ 'శక్కరపొంగళం' 'పులీయారీ' లేకపోతాయనికదా నీ దుఃఖం?

మునసబు : (తలగోక్కుంటూ) నా కొక్కడికే అన్న మాటేటమ్మా, ఆ రామస్వాంవోరికిమాత్రం పులిహోరం కరువైపోదా?

మన : అమ్మా! శక్కరపొంగలి, దధ్యోదనమూ అనేవి ముఖ్యములు కావు. వైష్ణవమతోత్కర్ష మహిమ కనపర్చి, వుద్ధరించాలి, అదీ కర్తవ్యం.

నాంచా : ఆ వుద్ధరించడం యేదో నువ్వేల చెయ్యరాదు? నీకు వుత్సవవిగ్రహమంటూ యేలా? ఆకాశమంత రాగి ధ్వజం మోసుకు తిరుగుతావుగదా, దానిలో అరకాసంతైనా మహాత్తు లేదా?

మనవాళ్ళయ్య 'మళ్లీ మొదటి కొచ్చింద'ని, సణుక్కుంటూ, కష్టంమీద మందలో దూరి అంతర్ధానం అయిపోయినాడు.

నాంచా : రాముడే కాడు? ఏ దేవుడిమీదనయినా నిజమైన నమ్మకమన్నది యేశిస్తే, ఒక్క గుండవే కాదు, అన్ని కష్టాలూ తరించవచ్చును. నేను మా మామగారిపేరు స్మరిస్తూ గుండం దొక్కుతాను. నావెంట రాగలిగిన వైష్ణవులెవరైనా వుంటే యొదటికి రండి.

Akella Raghavendra Online-ias.com

ఎవడూ కదలలేదు.

నాంచా : నిరసననవ్వు నవ్వి "ముసలాయనను అగ్గిలో తోసి పైనుంచి చూడడానికి మీరంతా వీరులా?"

ఎవడూ పులక లేదు, పలక లేదు.

నాంచారమ్మ అందరిని కలయజూసి, 'పీరుసాయిబు యిక్కడలేడా?' అని అడిగింది. పీరుసాయిబు వెంటనే యెదటికి వచ్చి 'అమ్మా యిదిగో దాసుడ'నని చేయి జోడించి నిలుచున్నాడు.

పీరుసాయిబు దూదేకుల సాయిబు అయినప్పటికీ, రామభక్తుడు, కీర్తనలు చెప్తూతాడు. హటయోగం అభ్యసిస్తాడు. రోడ్డుపక్క యేటివొడ్డుతోటలో మఠం యితనిదే. ఇతనికి శిష్యబలగం లావు.

'సాయిబు! నువ్వు గుండం తొక్కగలవా?' అని నాంచారమ్మ అడిగారు.

'మీ శెలవైతే అవలీలగా తొక్కుతాను, తల్లీ' అని అన్నాడు.

నాంచారమ్మ : యేడీ మనవాళ్లయ్య! గరుడుడి అవతారం అంతర్థానమైపోయిందీ! రామినాయడా! పరమభాగవతోత్తములై యుండిన్ని, మీరు ఎవరూ గుండంతొక్కజాలినారు కారుగదా? అట్టిస్థితిలో ఈ పచ్చితురకకి గుండం తొక్కడానికి భగవంతుడు సాహసధైర్యాలు యిచ్చాడు; గనక, వైష్ణవమతం గొప్పా? అతగాడి తురకమతం గొప్పా? రామినాయడా, మీ దేవులాటంతా యీ రాత్రి వైష్ణవులు, శైవులికి పరాభవం చెయ్యాలనిగదా? అందుక్కు వుపాయం

చెబుతాను వినండి. మతాలు సాత్వికాలు, తామసాలూ అని రెండువిధాలు. ఈ రెండువిధాల మనుష్యులూ శైవుల్లోనూ వున్నారు; వైష్ణవుల్లోనూ వున్నారు. గుండాలు తొక్కడం మొదలైన తామసకృత్యాలు చేసేవాళ్ళని శైవుల్లో శివాచార్లు అంటారు. మన వైష్ణవుల్లో అట్టి కృత్యాలుచేసే తెగకూడా వున్నారు; ఎవరో మీకు తెలియునా ?

మనవాళ్ళయ్య గుంపులో మరివక పక్కనించి తనబుఱ్ఱ పైకిపెట్టి "యెవళ్ళమ్మా వాళ్లు"అని ఆత్యాతురతతో అడిగాడు.

మునసబునాయుడు "మరెవళ్ళు? సాతానోళ్ళు" అనేటప్పటికి, మనవాళ్ళయ్యబుఱ్ఱ మళ్ళీ మందలో మాయమైపోయింది.

నాంచారమ్మ: "ఆ వైష్ణవులు యెవరా? మరెవరు? తురకలు! పీరు అనేది యేమిటనుకున్నారు. (శ్రీ) స్వామివారి తిరునామమే. పట్టణంలో మా యింటిపక్కనే ఒక సాతాని పీర్లని నిలిపి, గుండం తొక్కేవాడు. పట్టణంలో యెంతో మంది హిందువులే పీర్లపంజాలు వుంచి గుండాలుతొక్కుతారు. కనక (శ్రీ)రామస్వామివారి నామం తెచ్చి పీరుకట్టి యిస్తాను. ఆ పీరు పట్టుకుని, పీరుసాయిబు గుండం తొక్కుతాడు. పీరుసాయిబు యోగ్యత మీ రెరిగినదే. అతగాడు కబీరు దాసంత భక్తుడు. గనక భయాలు విడిచి అతని వెంటవెళ్ళి జయించుకురండి. వేళకి భక్తి నిలుస్తుందో, నిలవదో, చేతికఱ్ఱలు మాత్రం మరువకండి."

ఆమె విరమించే సరికి పెళపెళమని ఆ మూకలోనుండి మనవాళ్ళయ్య శ్లోకపఠనం ఉపక్రమించి యిటూఅటూ మనుష్యులను తోసుకుంటూ యెదటికివచ్చి సాష్టాంగంచేసి 'అమ్మా!



Akella Raghavendra's
Online-ias.com

మీరు సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి అవతారం. వైష్ణవమతం నిలబెట్టారు. మతమే అన్నమాట యేమిటి? మా ప్రాణాలుకూడా నిలబెట్టారు. ఇహ నా విజృంభణం చూడండి' అన్నాడు.

మనవాళ్లయ్య పెద్ద హికమద్దారుడు; ఆ రాత్రి వైష్ణవతంత్రం తరవాయికథ అంతా అతనే నడిపించాడు.

అంతా చల్లారగానే అటకమీదనుంచి కృష్ణమాచార్యులు దిగాడు. కష్టసాధ్యమును సాధించిన సంతోషముతో నాంచారమ్మ కరదీపం తిరిగి చేతపూని, యింటికి సవిలాసముగా నడిచిపోవుచుండగా, పెనిమిటి యెదురైనప్పుడు ఆమె ప్రేమ పరిహాసములు పెసగొనుదృష్టితో చూసెను. ఆ దృష్టి తనకు దేవత్వమిచ్చి తన్ను అవతారపురుషుణ్ణి చేసిందని కృష్ణమాచారి మర్నాడు నాతో చెప్పి ఆ అర్థంతో శ్లోకం రచించాడు. తమ రహస్య శృంగారచేష్టలు మిత్రులతో చెప్పితేనేగాని కొందరికి తనివితీరదు.

ఆ రాత్రి శివాచార్ల గుండంతొక్కడం చూడ్డానికి నేను వెళ్ళివుంటిని. తెల్లవారగట్ల నాలుగు గంటలవేళ, చిరిచీకటిలో గుండంలో నిప్పులు కణకణలాడుతుండెను. ప్రాతఃకాలపు శీతగాలి సాగింది. ఒక్కపట్టున గర్భనిర్భేదమయ్యేటట్టు శంఖాదివాద్యములు రేగాయి. ఇంగిలీషు చదువుకున్న నాగరికాగ్రేసరులకుకూడా ఆ కాలమందు బితుకు కలిగిందని వారే ఒప్పుకున్నారు.

పందిటిలోంచి వీరగంధాలు పూసుకున్న నలుగురు శివాచార్లు గుండందగ్గరకు వచ్చి నిలుచున్నారు. ఒకడు నెత్తిమీద భీకరమైన రాగిప్రతిమ పెట్టుకున్నాడు. ఎదురుగా నిలిచి



Akella Raghavendra
Online-ias.com

మరివకడు కత్తి ఝుళిపిస్తూ వీరవాక్యాలు కొలిపాడు. ఒకడు గుండంలో నెయ్యిపోసి గుమ్మిడికాయతుండలు గుండంలోకి విసిరాడు. వెంటనే శివాచార్లు గుండంజొచ్చి నడుచుకుపోయి నారు. అవతలవొడ్డుచేరి తిరిగి తొక్కుటకు వారు యిటు అభిముఖులై యుండగా, "అల్లా—రామ్!" అని కెవ్వుమని ప్రళయమైన కేక ఒకటివేసి, తక్షణం శివాచార్లు గుండం దిగిన వేపునుంచి, మూకను చీల్చుకుని ఒక మనుష్య ప్రవాహము గుండము దాటుకునిపోయింది. వారిలో అంద రున్ను ముఖములమీద ముసుగులు వేసుకున్నారు. ఆ మనుష్య ప్రవాహమునకు అగ్రమందు వెండిపీరు వకటి రెండుచేతులా పట్టి ఒక వీరుడు భీమునివలె నడుచుకు పోయినాడు. ఇది అంతా అరనిమిషం పట్టలేదు.

మూక, చకాపికలై చెదిరిపోయినది. కొందరు సాతాన్లకీ, శివాచార్లకీకూడా యెత్కించిత్ కాళ్ళుకాలాయి. అది భక్తి లోపంకింద కట్టారు. తరువాత శరభయ్యకీ, మనవాళ్ళయ్యకీ రాజీనామా అయినదని అనుకుంటారు. పైకిమట్టుకు దెబ్బలాడు తున్నట్టే వుంటారు.

అదిగో, మా యింటికి యెదురుగా ఆ రచ్చసావిట్లో నిలిపిన పీరు ఆ పీరే. నాటినుంచీ, ప్రతిసంవత్సరం ఆ పీరుకు పండుగచేస్తారు. ఊరు ఆబాలగోపాలం శైవ వైష్ణవభేదం లేకుండా పీరుదేవరకు మొక్కులు చెల్లిస్తారు. త్రిశూలాకారం గనక ఆపీరు శివపీరే అని శరభయ్య అంటాడు. ఆ వ్యవస్థేదో వెంకయ్యపంతులుగారే చెయ్య సమర్థులు."

"శివుడూ, విష్ణూ పీర్లే అయినప్పుడు, బుద్ధుడు శివుడు కారాదా ?" అని శాయన్నభుక్త కథ పరిసమాప్తి చేశారు.

మా గురువుగారు యీ చరిత్రకు చాలా ఆశ్చర్యపడి అన్నారు: "ఔరా! కలికాలంలో మనుష్యులేకాదు, దేవుళ్ళు గూడా సంకరం అవుతున్నారు. అయినా తప్పేమి? శివుడన్నా, విష్ణన్నా, పీరన్నా, బుద్ధుడన్నా ఆ పరమాత్మమట్టుకు ఒక్కడే గదా !"

వెంకయ్య వూరుకుంటాడా, "అందరు దేవుళ్లూ ఒక్కరే అయితే, ఆ పీనుగుల్ని అందరినీ ఒక్కచోటే నిలిపి అందరూ కలిసి పూజ తగలెట్టరాదా ?" అన్నాడు.

అంత, గురువుగారు "ఓరి! దేవుళ్ళని పీనుగులంటావురా? నువ్వు వొట్టి కిరస్తానువి. ఇంకా కిరస్తానుకైనా దేవుడంటూ వున్నాడు; నువ్వు కిరాతుడివి. పీరో, బిత్రో, పెయ్యమో, దేవరో యీ అజ్ఞులకు మాత్రం భక్తి అయినా వుంది. నువ్వు అందరు దేవుళ్ళకీ ఒక పెద్ద నామం పెట్టావు." అంటే "ఒక్క మీకు తప్ప శాస్త్రుల్లుగారూ" అన్నాడు.

"నీ జన్మానికల్లా విలవైన మాట అంటివిరా" అని నే అన్నాను.

★

# మెటిల్డా

నేను వృక్షశాస్త్రము యమ్. యే. పరీక్షకు చదువుతూ వుండేరోజులలో మైలాపురిపెద్దరోడ్డున ఒక మిద్దెయింట్లో బసచేసివుంటిని. నాతోపాటు పది పన్నెండుగురు విద్యార్థులు మనదేశపువాళ్ళు ఆ మేడయింట్లో వుండేవారు.

నేను వచ్చిన మూడోరోజున రామారావు నన్ను సౌజ్ఞ చేసి పిలిచి రహస్యంగా "మెటిల్డాను చూశావా?" అని అడిగాడు. "లేద"న్నాను. "అదుగో చూసీచూడనట్టు చూడు" అని చూపించాడు.

చూశాను.

"చాలు యికరా" అన్నాడు.

మెటిల్డావేపు తిప్పిన మొహం తిప్పకుండానే "యెలా రావడం? కళ్ళు భగవంతుడు యిచ్చినందుకు యిదేకదా ఫలం! మనోహరమైన భగవంతుడి సృష్టిలోకల్లా మనోహరమైనది, సొగసైన స్త్రీ. మనస్సులో చెడుచింత లేనప్పుడు చూస్తే తప్పేమి?" అన్నాను.

"నీలా శ్రీరంగనీతులు చెప్పినవాళ్ళని చాలామందిని చూశాను. కొత్తవాడివి, యెరిగివుంటే మంచిదని ఛూపించాను. మరియెన్నడూ యిటు కన్ను తిప్పకు."

రెక్కపట్టుకు గెంటుకపోయినాడు.

Akella Raghavendra's Online-ias.com

"మంచి మనిషా, చెడ్డమనిషా ?" అని అడిగాను.

"మంచయితే మనకేల? చెడ్డయితే మనకేల? ఒకణ్ణి మంచి కాదండానికి మన మంచేంతగలడుతూంది? మెటిల్డావైపు చూడవలెనని తిరిగి యెన్నడైనా చూస్తివా నీకూ నాకూ నేస్తంసరి" అన్నాడు. రామారావు నాకు ప్రాణసమానమైన మిత్రుడు. ఏంచెయ్యను, మనసు నిరోధించి మెటిల్డా యింటి పెరటివేపు వున్న డాబాపొంతకు నే వెళ్ళలేదు కొన్నాళ్ళు.

పసుపు రాసుకొని స్నానమాడి పైని బంగారుచాయలు దేరిన మేనిసొంపు, నెమలి పింఛమువలె ఒడలునుకమ్మి చెదరిన తలకట్టూ, బావినుంచి నీరుతోడుతూ వొక్కొకతరి తలయెత్తి యిటు అటూ చూసిన కన్నుల తళుకూ, మోము అందమూ నాకన్నులు కట్టినట్టువుండి మరుతునన్న మరుపురాకపాయను.

వారం పదిరోజులు కట్టుమీదవున్నాను. ఆ పైని మనసు పట్టలేక పచారుచేస్తూ చదివే మిషమీద చేతపుస్తకం, దృష్టి పెరటివేపూ వుంచి డాబామీద గస్తుతిరిగేవాణ్ణి, రామారావు యింటలేనప్పుడు.

ఆ రోజుల్లో రెండుమార్లే పనిమీద పెరట్లోకి వచ్చి వెంటనే యింట్లోకి వెళ్ళిపోతూ వచ్చింది, మెరుపులా.

కాలేజీకి వెళ్ళేటప్పుడు మెటిల్డా యింటియెదుట చీమలాగ నిమ్మళంగా ఆ యింటివేపు చూస్తూ నడిచేవాణ్ణి. అప్పుడప్పుడు చిత్తరవుచట్రంలో ప్రతిమలాగ, గవాక్షంలోంచి మెటిల్డా కనపడేది.

Akella Raghavendra
Online-ias.com

# ౨

మెటిల్డా చరిత్ర అడిగి వారివల్లా వీరివల్లా, అడక్కుండా నా నేస్తులవల్లా గ్రహించాను.

మెటిల్డా పెనిమిటికి మావాళ్ళు పులి, ముసలిపులి అని పేరుపెట్టారు. అంత ముసలివాడుకాడు. యాభైఅయిదు, యాభైఆరు యీడు వుండవచ్చును. కొంచెం తెల్లగా, పొట్టిగా వుంటాడు. పెద్దకళ్ళూ, కోరమీసాలూ, స్ఫోటకం మచ్చల మొహం. రెండేళ్ళాయవచ్చి మా ప్రక్క బంగాళాలో బస వేశాడు. ఎక్కణ్ణించి వచ్చాడో, యెందుకు వచ్చాడో యెవరూ యెరుగరు. వీధివేపు పెరటిలోకి వారసుకొని పెద్ద గది వొకటి వుంది. దానిలో మూడు బీరువాలతో పుస్తకాలు వున్నాయి; అమేషా రాస్తూనో, చదువుతూనో కనపడేవాడు. వీధి పెరటిలోనూ, వెనక పెరటిలోనూ పూలచమన్ బహు సొగసుగా వుంచేవాడు. ఉదయం, సాయంత్రం మొక్కలకి గొప్పు తవ్వేవాడు. మెటిల్డా నీరుపోసేది. ఇది యింగ్లీషు పద్ధతిప్రకారం యిద్దరికీ శరీర వ్యాయామం. అంతేమరి; యిల్లు కదలి నాలుగుఅడుగులు పెట్టడమన్నది లేదు. ఇంటికి చుట్టాలూ, పక్కాలూ రాకపోకలు యెన్నడూ లేదు. పులి మెటిల్డాని యెక్కువ కాయిదాపెట్టేవాడు. గుమ్మంలోకి రాకూడదు అని శాసనంట, గాని అప్పుడప్పుడు వచ్చేది. ఆ పిల్ల మొఖాన వొకమోస్తరు విచారం కనబడేది. వింతేమి! మొగుడు కంట్రకపెట్టేవాడు. మొగుడు అప్ప ఒకముదుసలి, చిలిపిజగడాలు పెట్టేది. ఇంటిలో మిలిగినవాళ్ళు ఒక ముసలి వంట బ్రాహ్మణుడు.

Akella Raghavendra
Online-ias.com

మెట్కిల్ఫా పెనిమిటిని పులి పులి అనడమేగాని అతని పేరేమిటో యెవడూ యెరుగడు; పోస్టుబంట్రోతు ఆయనపేర వచ్చిన ఉత్తరముల పై విలాసం ఎవరికీ చూపకుండా నిస్తాయంట. ఒక్క పోస్టుమాస్టరికీ, పులికీమాత్రం పరిచయంవుందని అనుకునేవారు.

అది రహస్యం కాపాడడంకోసమై వుంటుంది.

## 3

ఒకనాడు అభ్యంగనమై జుట్టువిరియబోసి సోకుగా టోపీ తలనమర్చి, మల్లెపువ్వులాంటిబట్టలు కట్టి, బడికిపోతూ, మెట్కిల్ఫా యింటియెదట జాలంగా నడుస్తూవుంటిని. అంతట గుమ్మందగ్గిరికి వచ్చి, ఆమెవేపు చూస్తూ నిలిచిపోయినాను. అరమినుటు కావచ్చు, పులి గుహాలోంచి పైకిదుమికి, "అబ్బాయీ, యిలా రా" అన్నాడు. తంతాడేమో పరుగుచ్చుకుందామా అనుకున్నాను; కాని అట్టిపనిచేస్తే నాయందు నేరం నిలవడంకాకుండా, మెట్కిల్ఫాయందు నేరం నిలుస్తుందేమో ? నాకు యేమైతే ఆయెను, ఆమెను కాపాడదామని వెళ్లాను.

లైబ్రరీగదిలోకి తీసికెళ్లాడు. కుర్చీమీద కూలబడి, రౌద్రాకారమైన చూపుతో యింగ్లీషున అడిగాడు :

"నా పెళ్లాంవేపు చూస్తున్నావా?"

"కిటికీలోంచి కనపడుతూండే మీ లైబ్రరీ చూస్తూ, మీరు యెటువంటి మనుష్యులు, యేమి చేస్తుంటారు అని ఆలోచిస్తున్నాను."

Akella Raghavendra's Online-ias.com

" నా పెళ్ళాన్ని చూడలేదూ ? "

"చూశాను, యెదట నిలుచుంటే కనపడరా, అంతే."

పిడుగులాగ " జానే ! జానే !" అని పిలిచాడు, మొదట్లో రాలేదు.

" వొస్తావా రావా, లంజా ! " అన్నాడు. ఒణుకుతూ మెల్లగా వచ్చి తలవొంచుకు నిలబడ్డది.

ఇంగ్లీషున నాతో మళ్ళీ అన్నాడు :

" ఓ తెలివితక్కువ పెద్దమ్మా ! చూడు, యెంతసేపు చూస్తానో, యీ ముండమొహంవేపు ! ఏం, నావేపు చూస్తావేం, దానివేపు చూడక ? నా మొహం, దాని మొహం కన్న బాగుందనా ! "

నేను మాట్లాడలేదు. కథబాగుంది కాదని, కాలు గుమ్మం వేపు సాగించబోతూండగా, కనిపెట్టి మెల్లగా " వుండు " అన్నాడు.

నిలిచాను.

నిమిషంకిందట కన్నులరాలిన నిప్పులు చల్లారాయి.

" అబ్బాయీ ! " అన్నాడు.

" నిజవాక్యం యెన్నడైనా నేర్చావా ? . తల్లిదండ్రుల దగ్గిరగాని గురువులదగ్గిరగాని." నాతల్లీ, తండ్రీ తలపుకువచ్చారు.

" నేర్చవలసిన అవసరంలేకుండా, నిజాయితీ నాకు పుట్టుకతోనే వొచ్చింది " అన్నాను.

" అయితే, పుట్టుకతో పుట్టిన ఆ నిజాయితీ చూదాం, చెప్పు; నా పెళ్లాం అందంగావుందా లేదా ? "

" ఆమె అందంగానే వున్నాదనుకుంటాను."

" సంశయమేమైనా వున్నదా ? "

Akella Raghavendra's Online-ias.com

"లేదు"

"తోవంట వెళ్ళేటప్పుడు రోజూ, దానికోసం యీవేపు చూస్తూ వుంటావా లేదా?"

"నిజమాడమన్నారుగనుక వొప్పుకోక విధిలేదు. చూస్తున్నానుగాని, చెడ్డతలపు మనసులో యీషత్తువుంటే దేవుడు సాక్షి!"

"దానిమాటకేం; అది కంటికి కనపడితే నీకు ఆనందం. అవునా కాదా? నిజవన్నదేదీ?"

"అవును."

"అయితే ఈ ముండని తీసుకుపో; నీకు దానంచేశాను. తీసుకుపో! నాకు శనివిరగడైపోతుంది."

నేను మాటాడకుండా కదలి పైకొచ్చాను. ఇల్లు కనపడలేదు. మనుషులు కనపడలేదు. శృంగభంగమై నన్ను నేను దూషించుకుంటూ బరికిపోయినాను.

అక్కడ బస యెత్తేయడానికి నిశ్చయించాను. బస యెత్తేసి, మరి ఆవీధి మొహం చూడకూడదనుకున్నాను.

నా కళ్ళకి కట్టినట్లు ఆ వొంచిన మొఖం; బిందువులుగా స్రవించిన కన్నీరు; ఆచుకొన్న నిట్టూర్పులచేత కంపించిన రొమ్ము, యే మహాకవి రచనలోనూ లేదనగలను, అగాధమై ప్రౌఢమైన కరుణరసం, ఆ పరిలేని సొగసున్ను.

౪

నే బసవున్న యింటిగుమ్మందగ్గిరికి వొచ్చేసరికి పులి యింటి ముసలిబ్రాహ్మణుడు సన్నసన్నగా, నాచేతులో ఒక

Akella Raghavendra Online-ias.com

చీటీ పెట్టి జారిపోయినాడు. ఇందాకటి కథతో దీనికేదో సంబంధం ఉందని తలచి, నాగదిలోనికి వెళ్లి లోపల గడియ వేసుకుని చీటి చదువుకొన్నాను, దానిలో యేముందీ ?

కుదురైన అక్షరాలతో

"మీరూ, మీ నేస్తులూ నా కాపరం మన్ననివ్వరా ? మీకు నే నేం అపకారంచేశాను ? తలవంచుకు మీతోవను మీరు పోతే నే బతుకుతాను, లేకపోతే నా ప్రారబ్ధం"

ఏమిచెయ్యను ? అక్కడ బస విడిచి మరివకచోటికి పోతే, నామట్టుకు చిక్కు వొదులుతుందనుకుంటినిగదా ? ఇప్పుడు మెటిల్డా చేసిన విన్నపం యెలా తొలగివెళ్ళిపోదును ? నా స్నేహితులవల్ల ముప్పుకలక్కుండా, ఆమెను కాపాడ వద్దా ? కాపాడగలనా ?

మెటిల్డాను కాపాడకపోతే బతుకేఁవిటి ? పౌరుష మేవిఁటి ? ఈ మనోజ్ఞమైన స్త్రీరత్నంయొక్క చిత్రకథలో, దుఃఖభాజనకథలో నేనుకూడా చేరానా ! దుఃఖం మళ్ళించి, యీ అందకత్తె మనసుతో మెప్పుకొంటే జన్మ సార్థకమవుతుంది. ఈ సొగసైన లిపి మెటిల్డా రాసినదా ? ఏమి అదృష్టవంతుణ్ణి ! మెటిల్డా యేమిరాస్తే చెయ్యను. త్రైలోక రాజ్యం నాకుండి, "యిమ్మ" అంటే పట్టం గట్టనా ?

గాని యిప్పుడు యేంచేతును ? నాకు లోకజ్ఞానం తక్కువ, వినాయకుని చెయ్యబోయి కోతిని చేస్తానేమో ? రామారావు అనుభవజ్ఞుడు, గుణవంతుడు, నేర్పరి. చెప్పిన మాట విననందుకు చీవాట్లుపెడితే పడతాను. నా ఉద్యమంలో సాయం చెయ్యమని కాళ్ళుపట్టుకుంటాను.

Akella Raghavendra
Online-ias.com

అని ఆలోచించి రామారావుకు పూసగుచ్చినట్లు కథంతా చెప్పాను. నా నిశ్చయం యిదని తెలియచేశాను. మళ్ళించ ప్రయత్నించవొద్దని గెడ్డంపట్టుకు బతిమాలాను. రామారావన్నాడు: "మళ్ళించగలనని నమ్మకంవుంటే మళ్ళించజూతును, మళ్ళవని యెరుగుదును. చూడవద్దంటే చూడడం మానితివా?"

"గాని నాకు తోచినమాటా, నాకు తెలిసినమాటా నీకు చెప్పకపోతే నేను అపరాధిని అవుతాను, స్నేహాన్ని తప్పినవాణ్ణి అవుతాను."

"ఆలు మొగళ్ళ దెబ్బలాటల్లోకి వెళ్ళవద్దని మన పెద్దల శాసనం. అవి అభేద్యాలు, అగమ్యాగోచరాలు. మధ్యవస్తులు, కాపరం చక్కచేదావంని చెక్కలుచేసి వెళ్ళిపోయివస్తారు, ఒకటి; పులి పులి అని మనం యెంత పేరుపెట్టినా, పాపం, యీ పులి అరుపేకాని కరుపులేదు. మెంకెల్లాని యెన్నడైనా ఒక్కదెబ్బ కొట్టాడని విన్నామా? లేదు. తిండికి లోపంలేదు, గుడ్డకి లోపంలేదు. అతను చెప్పినట్లు మెసులుకుంటే నెమ్మదిగా కాలంవెళ్ళడానికి అభ్యంతరం లేదు" రెండు; ఇక మూడోది, నీకు మెటిల్డామీద మనస్సు గట్టిగా లగ్నం అయింది. అదికూడదనివని. చెడ్డతలంపు లేనప్పుడు యేమి ఫర్వా అని అనగలవు. చెడ్డతలంపు చెప్పిరాదు. ఎక్కణ్ణించో రానక్కర్లేదు. కంటికక్కనపడకుండా మనసులో ప్రవేశించి పొంచి వుంటుంది. చూసీచూడనట్టు మనం వూరుకొని, అది పైకొచ్చే ప్రయత్నాలు బాహాటంగా చేస్తూవుంటాం. చెడ్డతలపులకి కర్త యెవరైనా వుండాలికదూ. అడవిలో వొంటరిగావున్న

వారికి స్త్రీలవిషయమై చెడ్డతలపులు వుండవు. సొగసైన స్త్రీల పొందు కోరేవాడికి అవకాశం తటస్థించినప్పుడు చెడ్డతలపు వస్తుందా, రాదా అని ఆలోచన – ఆ అవకాశానికి అవకాశం యివ్వనివాడే ప్రాజ్ఞుడు.

౫

"నాకు నీవూ, నీ స్నేహితుడు రామారావూ మరొక గొప్ప వుపకారం చేశారు. మీ మాటలవల్లా, చేష్టలవల్లా నా భార్య యోగ్యురాలని తెలుసుకొన్నాను. ఆలోచించుకోగా ఆనాటినుంచి కళ్లెం వొదిలేశాను. నా పెళ్లాం బహు బుద్ధిమంతురాలు. ఇచ్చిన స్వేచ్ఛనైనా పుచ్చుకోలేదు. ఎక్కడికి కావలిస్తే అక్కడికి వెళ్ళమన్నాను. ఎవరిని కావలిస్తే వారిని చూడమన్నాను. ఎక్కడికి వెళ్ళకోరలేదు. ఎవర్నీ చూడ కోరలేదు. నాకు నీతో లోకం. మరి యెవరితో యేంపనంది. అలాగే సంచరించింది......

"దాని చర వొదిల్చావు, అది నాచరకూడా వొదల డానికి కారణమైంది. హాయ్యరు మాథమిటిక్సు చదువు కున్నావా? లేదు; పోనియ్యి."

కాల్ బెల్ టంగ్ మని వాయించాడు. కీలుబొమ్మలాగ మెటిల్డా ప్రవేశించి గుమ్మంలోపున నిలబడింది.

"కాఫీ యియ్యి."

బల్లమీద రెండు గిన్నెలతో కాఫీ అమర్చింది.

"నీకూ్కడా పోసుకో."

మొగుడు కేసి "కూడునా యిలాంటి పని" అనే అర్థంతో చూసింది.

"ఫర్వాలేదు, నువ్వుకూడా తాగు; మన స్నేహితుడు!" అన్నాడు. కాని ఆమె తనకు కాఫీ అమప్పుకో లేదు. ప్రక్కను నిలుచుంది.

"పోనీయి, కూచో" అన్నాడు. కూచోలేదు. నేను భార్యా భర్తల సరాగానికి సంతోషించాను. నేను అందుకు కొంత కారణభూతుణ్ణికదా అని మెచ్చుకున్నాను.

కాఫీ పుచ్చుకున్నంతసేపూ, అతను చెప్పినమాటలు, తన భార్యకి చదువుచెబుతున్నాననీన్నీ, అనేపా రామాయణం, భారతం చదువుతున్నట్టుందనీ, తను ఫలానా ఫలానా చోటికి తీసుకువెళ్ళాననీ, కులాసా చూపించాననీ, అంతట నా చదువు మాట కొంత. చాలా విద్వాంసుడని కనుక్కున్నాను.

వెళ్ళిపోయేముందు "మరి నువ్వు వెళ్ళిపో."

★

Akella Raghavendra's Online-ias.com

# దిద్దుబాటు

"తలుపు! తలుపు!"

తలుపు తెరవబడలేదు. ఒక నిమిషమతఁడూరుకొనెను. గదిలోని గడియారము టింగుమని ఒంటిగంట కొట్టింది.

"ఎంత ఆలస్యము చేస్తిని? బుద్ధి గడ్డితిన్నది. రేపటి నుంచి జాగ్రత్తగా వుంటాను. యాంటినాచల్లా పోయి సాని దాని పాటసరదాలో మనసు లగ్నమైపోయినది. ఒక్క పాట సరదాతో కుదరలేదు. మనిషిమీదకూడా సరదా పరిగెత్తుతూంది. లేకుంటే, పోకిరిమనిషివలె పాట ముగిసినదాకా కూర్చోవడమేమిటి? ఏదో వక అవకాశము కలుగఁజేసికొని దానితో నాలుగుమాటలు ఆడడపు ఆసక్తియేమి? ఇదిగో లెంపలు వాయించుకుంటున్నాను. రేపటినుంచి మరి పాటకు వెళ్ళను. నిశ్చయం. నిశ్చయం......గట్టిగా పిలిచితే కమలిని లేవగలదు. మెల్లిగా తలుపుతట్టి రాముడిని లేపగలిగితినా చడీలేకుండా పక్కజేరి పెద్దమనిషివేషము వెయ్యవచ్చును."

గోపాలరావు తలుపు చేతనంటగానే రెక్క విడబారెను. "అరే యిదేమి!" అనుకొని, రెక్క మెల్లన తెరవ, నడవలో దీపము లేదు. అంగణము దాటి తన పడకగది తలుపుతీయ, నందును దీపము లేకుండెను. చడిలేక అడుగువేయుచు

Akella Raghavendra's Online-ias.com

మంచముదరికిపోయి కమలిని నిద్రించుచుండెనా, మేల్కొని యుండెనా యని కనుగొన యత్నించెనుగాని, నేర్పరింప లేడయ్యె. అంత జేబునుండి అగ్గిపెట్టెతీసి పుల్ల వెలిగించెను. మంచముపైని కమలిని కానరాలేదు. నిశ్చేష్టుడై చేతినుండి అగ్గిపుల్ల నేలరాల్చెను. గదినీ, అతని మనస్సునూ కూడ చీకటి క్రమ్మెను. వెఱ్ఱిశంకలును, అంతకు మెట్టి సమాధానములును మనసున పుట్టుచు గిట్టుచు వ్యాకులత కలుగజేసెను. బుద్ధి తక్కువకు తనయందో, కానరామికి కమలినియందో యేర్ప రింపరాని కోపావేశమును, చీకాకును గలిగెను. నట్టివాకిటకి వచ్చి పిలువ చుక్కకాంతిని దాసిగాని దాసుడుగాని కనపడ లేదు. వారికి తగినశిక్ష ఉరియేయని గోపాలరావు నిశ్చ యించెను.

తిరిగి గదిలోనికి పోయి దీపము వెలిగించి, గది నలు దెసల పరికించెను. కమలిని కానరాలేదు. వీధిగుమ్మము జేరి తలుపు తెరచిచూడ చుట్టకాల్చుచు తలయెత్తి చుక్కల సరీ క్షించుచున్న రాముడు వీధినడుమ కానవచ్చెను. పట్టరాని కోపముతో వానిని జూచి గోపాలరావు "రామా! రా!" యని పిలచెను. రాముడు గతుక్కుమని చుట్ట పారవైచి, "బాబు" అని దగ్గరెను.

"మీ అమ్మదిరా?"

"మా యమ్మా? ఇంటనున్నది బాబూ."

"మీ అమ్మకాదురా! బుద్ధిహీనుడా! నాభార్య"

"అమ్మగారా? యెక్కడుంటారు బాబూ? పడున్నారు."

"ఇంట్లోనే లేదు!"



Akella Raghavendra
Online-ias.com

రాముడి గుండెలో దిగులు ప్రవేశించెను. గుమ్మములో అడుగుపెట్టఁగానే రాముని వీపుపై పిడిగుద్దులు రెండు పడెను. "చంపివేస్తిరి బాబూ" అని రాముడు నేల కూలఁబడెను.

గోపాలుఁడు సదయహృదయుఁడు. అక్రమ మాచరించితినను జ్ఞానము వెంటనే పొడమి ఆగ్రహావేశము దిగజారి పశ్చాత్తాపము కలిగెను. రాముని చేతలేవనెత్తి, వీపు నిమిరి పశువువలె నాచరించితినని యనుకొనుచు గదిలోనికి తీసుకొని పోయెను.

కుర్చీపయి కూచుని "రామా యేమాయెరా?" యని దైన్యముతో ననెను.

"ఏటో మాయలావుంది బాబూ."

"పుట్టింటికి వెళ్ళియుండునా?"

"అంతవారు కారనా, బాబూ? కోపగించితే చెప్పలేను గాని, ఆడారు చదువు నేర్పిస్తే యేటౌతది?"

"విద్యవిలువ నీకేం తెలుసురా, రామా!" అని గోపాలరావు మోచేతులు బల్లపయినాని, వాని నడుమ తలయుంచి యోచించుచుండ కమలిని చేవ్రాలు నొక యుత్తరము కానవచ్చెను. దానిని చదువసాగెను.

"అయ్యా"

"'ప్రియ,' పోయి 'అయ్యా,' కాడికి వచ్చెనా?"

"పెయ్య పోయిందా బాబూ!"

"మూర్ఖుఁడా! వూరుకో."

"అయ్యా! పది దినములాయె. రాత్రుల నింటికి మీరాకయే నేనెరుగను. మీటింగులకు బోవుచుంటిమంటిరి.

Akella Raghavendra's Online-Ias.com

లోకోపకారకరములగు నుద్యమముల నిమురమాని చేయు చుంటి మంటిరి. మా చెలులవలన నిజము నేర్చితిని. నే నింట నుండుటనుగదా మీరు కల్లలు పలుకవలసివచ్చె. నేను పుట్టింట నున్న మీ స్వేచ్ఛకు నిర్బంధమును, అసత్యమునకు అవకాశ మును కలుగకుండును. మీచే దినదినమును అసత్యమాడిం చుటకన్న మీ సేవకు అస్థనుండకుండుటయే, పతి మేలు కోరిన సతికి కర్తవ్యము కాదా? నే నీరేయి కన్నవారింటికి జనియెద, సంతసింపుడు. వెచ్చముగాక యేపాటి మిగిలి యున్నను దయనుంచుడు."

ఉత్తరము ముగించి "నేను పశువును" అని గోపాల రావు అనెను.

"అదేటి బాబూ, అలా శలవిస్తారు!"

"శుద్ధ పశువును!"

రాముఁడు అతి ప్రయత్నముచే నవ్వు ఆపుకొనెను.

"గుణవతి, విద్యానిధి, వినయసంపన్నురాలు, నా చెడు బుద్ధికి తగినశాస్తి చేసినది."

"యేటి చేసినాదు బాబూ?"

"పుట్టింటికి వెళ్ళిపోయినది! గాని నీకు తెలియకుండా యెలా వెళ్ళిందిరా?"

రాముఁడు రెండడుగులు వెనకకునడిచి "నాను తొంగు న్నాను, కావాల బాబూ! అలకచేస్తే చెప్పచాల్ను కాని బాబు! ఆడదాయి చెప్పకుండా పుట్టినారింటికి యెల్తానంటే లెంపలాయించి కూకోబెట్టాలిగాని, మొగోడిలాగ రాతలూ, కోతలూ మప్పితే ఉడ్డోరం పుట్టదా బాబూ?"

"ఓరీ మూర్ఖుడా! భగవంతుడి సృష్టిలో కెల్లా ఉత్కృష్ట మయిన వస్తువ విద్యనేర్చిన స్త్రీరత్నమే. శివుఁడు పార్వతికి సగందేహం పంచియిచ్చాఁడు. ఇంగ్లీషువాఁడు భార్యను బెటర్ హాఫ్ అన్నాఁడు. అనగా పెళ్ళాము మొగునికన్న దొడ్డది అన్నమాట. బోధపడ్డాదా?"

"నాకేం బోదకాదు బాబూ!" రామునికి నవ్వు ఆచు కొనుట అసాధ్యమగుచుండెను.

"నీ కూతురు బడికి వెళ్ళుతున్నదికదా! విద్యవిలువ నీకే బోధపడుతుంది. ఆమాట ఆలావుండనియ్యి కాని, నువ్వో, నేనో బయలుదేరి చంద్రవరం వెళ్ళాలి. నేను నాలుగురోజులుదాకా వూరినుంచి కదలడముకు వీలుబడదు. నువ్వు తాతలనాటి నౌకరువి. వెళ్ళి కమలిని తీసుకురా. కమలినితో యేమిజెప్ప వలెనో తెలిసిందా?"

"యేటా, బాబూ? బాబు, నాయీపు పగలేసినారు, రండమ్మా అంతాను."

"దెబ్బలమాట మరచిపో. కొట్టినందుకు రెండురూపాయ లిస్తాను తీసుకో. మరియెన్నడు ఆవూసెత్తకు. కమలినితో గాని తప్పిజారి అనబోయేవుసుమా?"

"అనను బాబూ"

"నువ్వు చెప్పవలసినమాటలు చెబుతాను, బాగావిను. పంతులికి బుద్ధివచ్చింది. ఇక యెన్నడూ సానులపాట వినరు. రాత్రులు యిల్లుకదలరు, యిది ఖరారు. తెలిసిందా? మిమ్ము లను గడ్డముపట్టుకుని బతిమాలుకున్నానని చెప్పమన్నారు. దయదలచి ఆయనలోపములు బయలుపెట్టక, రెండు మూడు

Akella Raghavendra's Online-ias.com

రోజులలో వెళ్ళిపోయి రమ్మన్నారు. మీరులేని రోజో యుగముగా గడుపుతున్నారు. అని నిపుణతగా చెప్పు. తెలిసిందా ?"

"తెలిసింది, బాబూ"

"యేమని చెబుతావో, నాతో వొకమాటు చెప్పు."

రాముడు తల గోకుకొనుచు, "యేటా, యేటా, అదంతా నాకేం తెలదు బాబూ, నానంతానూ, అమ్మా! నామాటినుకోండి. కాలం గడిపినోణ్ణి. ఆనోటి యెజమాని చెప్పినట్టల్లా యిని పల్లకుండాలి. లేకుంటే మా పెద్ద పంతులాల్లాగ అయ్యగారుకూడా సానమ్మనుంచుగుంటారు. మీ శెవులో మాట, పట్టంలోకి బంగారబొమ్మలాంటి సానమ్మ వచ్చింది. మరి పంతులు మనసు మనసులో లేదు. ఆపై మీ సిత్తం! అంతాను."

"ఓరి వెధవా!" అని గోపాలరావు కోపముతో కుర్చీ నుంచి లేచి నిలచెను.

ఊసవలె రాముడు వెలికెగసెను.

అంతట మంచము క్రిందనుండి అమృత నిష్యందినియగు కలకల నగవును, కరకంకణముల హృద్యారావమును విన నయ్యెను.



Akella Raghavendra's Online Ias.com

# పెద్దమసీదు

[గోలకొండ పాదుషా పర్మానుల సీలు యిచ్చట విప్పబడుటంజేసి దీనికి సికాకోల్ లేక చికాకోల్ అను పేరు కలిగెనని యిక్కడివారందురుగాని అది నిజముకాదు. ఈ పట్టణము బహు ప్రాచీనమైనది. ఒకప్పుడిందు శ్రీకాకుళేశ్వరుని క్షేత్రముండెను. దానిని పడగొట్టి షేరం మహమ్మదు పెద్దమసీదు కట్టెను. నిజమిది.]

ఒక సంవత్సరము కార్తీకమాస శుక్లపక్షదశమినాటి సాయంత్రం ఇద్దరు బ్రాహ్మలు, ముప్పదియేండ్ల ప్రాయపుటతడొకడును, యిరువదియేండ్లలోపువయస్సుగలయతడొకడునూ తూర్పునుండి పట్టణము దరియవచ్చుచుండిరి.

నారాయణభట్టు మోము అత్యంత సంతోషముతో వికసితమై యుండెను.

"పుల్లా! మా వూరొచ్చాంరా. ఇట్టి వూరు భూప్రపంచములో వుండబోదురా. కాళిదాసు అవంతిని ఉద్దేశించి చెప్పిన మాటలు దీనియందు వర్తిస్తున్నాయిరా. యేమి నది, యేమి

---

'మతము : విమతము' అనే పేరుతో మహాకవి రచించిన రచనలలో ఇది ఒకటి. అసంపూర్ణము; అముద్రితము. కథలో వర్ణితమైన 'పెద్దమసీదు' శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళంలోనిది.

Akella Raghavendra's
Online-ias.com

వూరు ! ఇక శ్రీకాకుళేశ్వరుడి క్షేత్రము, ఎట్టి మహాక్షేత్రమని చెప్పను, అదుగో !"

నారాయణభట్టు నిశ్చేష్టుడై నిలిచి, కొంత తడవు మాటాడకుండెను.

"ఏమిస్వామీ ! యేమిస్వామీ !" అని పుల్లంభట్టు అడుగ "యేమి చెప్పనురా, పుల్లా ! కోవిలగోపురం మాయమై పోయిందిరా !" అని నేలపై కూలబడెను.

"చెట్లచాటు నుందేమో, స్వామీ ?"

"ఏ చెట్లు కమ్మగలవురా, పుల్లా ! ఆకాశానికి నెత్తింటిన ఆ మహాగోపురాన్ని. మనస్సు చివుక్కుమని పోయిందిరా పుల్లా. ఈ పట్నానికీ, మనకీ ఋణం చెల్లిపోయింది. రా, తిరిగీ కాశీ పోదాం".

"గోపురంకోసవాఁ యిక్కడికి వచ్చాం స్వామీ ? ఎడతెగని మార్గాయాసం పడి, యీనాటికి దేశం చేరాం గదా. మళ్ళీ వెంటనే పోవడానికి యినపకాళ్ళు కావుగదా ? లెండి, నామాట వినండి ! దానిసిగ్గోసిన గోపురం. గోపుర వన్నదే మీకు కావలసి వుంటే మా వూరు రండి."

"ఓరి వెఱ్ఱివాడ ! మీ వూరి గోపురం యెవరిక్కావాలిరా ! నీకు బోధపడదు. చిన్నతనంలో యెప్పుడూ ఆ గోపురం మీదనే. యెందుకా తీపులు. మా గోపురం కథావశేషమైంది".

"శివశివ ! ఓరే, మీ వూరి గోపురంకూడా యీ మ్లేచ్ఛులు పడగొట్టి వుంటార్రా !"



Akella Raghavendra
Online-ias.com

"మీకు యేమి ఉపద్రవం వచ్చింది ? పడగొడితే ఆ పాపం వాళ్ళనే కొడుతుంది. ఆకలేస్తూంది, పెందరాళే వూరు చేరుదాం !"

"ఏం వూరు యేం చారడం ! ఆకలంతా పోయిందిరా"

నారాయణభట్టు లేచి మౌనంవహించి కొంతతడవు నడచెను. అంతట తలయెత్తిచూడ సంజచీకటిలో నెలివెలుగు కమ్మిన పడమటి ఆకాశమునుదూసి రెండు మసీదుస్తంభములు కళ్ళయెదుట నిలిచెను. నారాయణభట్టు మరల నిలిచిపోయి స్తంభముల పరికించుచు :

"కాకుళేశ్వరుడి గుడి పగలగొట్టి మ్లేచ్ఛుడు మసీదు కట్టాడు" అనుకొనెను.

"దేవుడెందుకూరకున్నాడు, స్వామీ."

"ఆమాటే యే శాస్త్రంలోనూ కనబడదురా పుల్లా, మసీదువేపు పోదాంపద !"

"మసీదుగానీ సత్రం అనుకున్నారా, యేమిటి ? పెందరాళే భోజనంమాట ఆలోచించుకోకపోతే ఉపవాసం తటస్థిస్తుంది."

"అంత మహాక్షేత్రం పోయినతరవాత తిండి లేకపోతే వచ్చిన లోటేమిటి ?"

కాలుకు కొత్తసత్తువపుట్టి గురువును, కాలీడ్చుచు శిష్యుడును గట్లంట పుట్లంటబడి మసీదుద్వారం చేరిరి.

"ఏమితీరుగా కట్టాడుస్వామీ మసీదు."

"వాడిశ్రాద్ధం కట్టాడు."

Akella Raghavendra
Online-ias.com

గెడ్డము పెంచి యాబది సంవత్సరములు ప్రాయముగల ఒక తురక చిలుము నీల్చుచు కూర్చునియుండ నారాయణభట్టు 'సలా' మని ఇట్లడిగెను.

"భాయీ! ఇక్కడేకదా పూర్వం శివాలయం వుంటూ వచ్చింది."

తురక ఒక నిముష మూరుకొని నోటిలోని పొగ నెగ నూది 'హాఁ సైతాన్కా ఘర్' అని యుత్తరమిచ్చెను.

"ఏంపాట్లొచ్చాయియా దేవుళ్ళకి!"

"దేవుళ్ళకి ఏపాట్లు లేవు! మన సాపాటుమాట ఆలోచించరేం?"

"కుర్రవాళ్ళకి ఆకలి లావు. సాయిబుగారూ! యీవూళ్లో చేబ్రోలువారుండాలి; వున్నారా? ఈ దేవాలయందగ్గిరే వారిబస వుండేది. అనగా యిప్పుడు మీ మసీదుదగ్గిరే!

ముసల్మాను స్వచ్ఛమగు తెనుగు నవలంబించి "లేద" నెను.

"అయ్యో! మా పెదమావఁ రామావధానులు, చిన్నమావఁ లక్ష్మణభట్టు దేశాంతరగతులైనారా? మృతులైనారా?"

సాయిబు చేతనుండి చిలుము నేలరాలి ముక్కలై నిప్పులు నలుదెసలా చెదర, "నారాయణా!" అని సమ్మోదముగా పిలిచెను.

"అయ్యో! నువ్వా మావాఁ!

..............................

★



Akella Raghavendra's Online-ias.com

# సంస్కర్త హృదయం

గత శతాబ్దపు చివరిరోజులమాట; పడుపువృత్తి నిర్మూలింపబడాలనే ఒక ఉద్రేకభావం, సమాజాన్నంతటినీ ఆవరించింది. చెన్నరాష్ట్రమంతా ఇదే ఉద్యమం; కెరటంలా దేశమంతా ముంచెత్తి తగిన అదునుచూసుకుని M కీ వచ్చిపడింది. M-అనే పట్టణానికి;-M-అనేది జిల్లాకు ప్రధాననగరం. ఈ నాచ్ సమస్యను, 'కాలేజి యంగ్ మెన్స్ యూనియన్' వారు వారాల తరబడి తీవ్రంగా చర్చిస్తూవుండేవారు. వాద ప్రతివాదనలు, ఖండనమండనలు యితోధికంగా సాగిపోతూవుండేవి. తుట్ట తుదకు పట్టణంనుంచి ఎవరో ఒకరు, మహావక్త, ఉద్రేకి వచ్చి అనర్గళంగా ఉపన్యసించి, యీ రంధీ తేల్చివేసేవారు. ఆయన ఉపన్యాసం విని ప్రతిపక్షంవారి గుండెలదిరేవి; స్వపక్షంవారు బలపడేవారు. నాచ్ సమస్యకు వ్యతిరిక్తమైన సిద్ధాంతాలన్నీ పూర్వపక్షం చేయబడేవి. అంతటితో యువకులకు ఎక్కడలేని ఉత్సాహం పొంగుకువచ్చి, నాచ్ సమస్య అంటేనే చాలు చెవికోసుకునేవారు.

---

* అప్పారావుగారి అముద్రిత ఆంగ్లకథకు అనువాదం.

—అవసరాల సూర్యారావు.

Akella Raghavendra's Online-ias.com

యువకులకు కుదిరినంతటి ఏకాభిప్రాయం, పెద్దలకు మాత్రం కుదరడంలేదు. హిందూకాలేజి ప్రిన్సిపాల్, అంతటి విద్యాసంపన్నుడవునా! మర్యాదా, మన్నితం, సరళస్వభావం, గొప్పహోదా, హోదాకు తగిన దర్జా అన్నీ ఉన్నవాడేను; ఆయన నడవడిని చూసి అంతా గౌరవిస్తారు; శీలసంపన్నుడని మన్ననచేస్తారు; కాని ఆయనకి ఉద్యమం దూరంగానే వుండిపోయింది. యాంటీనాచ్ అనేది వుండతగిన సెంటిమెంటే; దానిలో ఆక్షేపణేమీ లేదు. కాని అందుకోసం ఏవేవో నియమాలు, ప్రతినలు చేయబూనడమంటే ఆయనకు పరమ అసహ్యం. సెంటిమెంటు మంచిదే అంటూ ఇదేమిటీ వేషం! విచిత్రంగావుందే యీ ధోరణి అని చెప్పి సంస్కర్తలు ప్రిన్సిపాల్‌గారిని తమ వర్గీయుడుగా జమచేసుకోలేదు; పైగా ఖర్చు రాసుకున్నారు.

ప్లీడర్లలో కొంతమంది యీ ఉద్యమం ఎంతో గొప్పదనే చెప్పారు; ఆశయాలెంత మహత్తరమైనవయినా, తాము మాత్రం, ఈ వాదనపట్ల సుముఖత చూపించలేమని సెలవిచ్చారు. అదేమంటే, 'మాకు వచ్చే క్లయింట్లలో అత్యధిక భాగం ఈభోగంపడుచులే, కదోయ్! అలాంటప్పుడు ఈ సంస్కరణకు పూనుకోవడమంటే, ఆ అమ్మాయిల పీకలు తడిగుడ్డతో నులిపెయ్యడమేకదూ! అని జవాబిచ్చారు.

సీతాపూర్ బారులో సందడి చెలరేగింది. బార్‌లీడరు కొంచెం తగుమనిషే. ఉన్నది ఉన్నట్టూ మనసులోని అభిప్రాయాన్ని పైకి చెప్పగలిగే అతని ధైర్యాన్ని అంతా మెచ్చుకుంటారు. ఒకనాటి సాయంకాలం టెన్నిస్ క్లబ్బులో యీ

Akella Raghavendra Online-ias.com

విషయం ప్రస్తావనకురాగా, 'పగలల్లా తాను యాంటీనాచ్ వనీ, రాత్రిళ్ళుమటుకే ప్రోనాచ్ వనీ,' అరమరికలు లేక ఖండితంగా చెప్పివేశాడు. ఇరుపక్షాలవారికీ, యిది గౌరవప్రదమైన రాజీ అని, మిత్రులంతా అభిప్రాయపడ్డారు. బార్ లీడరు తెలివితేటల్ని అభినందించారు.

ఆ ఊరి కాలేజీలో రంగనాథయ్యరు ప్రొఫెసరుగా పని చేస్తున్నారు. మంచి సంస్కారి. ఉన్నతభావోద్రేకి; సంఘ సంస్కరణోత్సాహి. మానవునిలో శారీరక మానసిక దౌర్బల్యాలు వున్నాయని వింటేనే, అతనికి జుగుప్స. అన్యాయాన్నీ, అవినీతినీ ఏ రూపంలో వున్నా సరే, ఏరి పారవేయాలనే పట్టుదల అతని అణువణువునా కనిపిస్తుంది. ఊళ్ళో కొంతమంది విద్యాధికులే, ప్లీడర్లే ప్రోనాచ్ వాదులని వినగానే, అతని ప్రాణం చివుక్కుమంది. ఇది సహజమే మరి...వకీళ్ళ నైతిక పతనావస్థ చూసి హృదయం కల్లోలపడింది. వెంటనే క్లాసు రూములో, 'నీతినియమాలు' లేని వకీలు వృత్తిమీద తుపానులాపడి విమర్శించసాగాడు. తన క్లాసురూములో రంగనాథయ్యరు, తమను దుయ్యబట్టుతున్నాడనేవార్త పైకి పాక్కింది. జిల్లామున్సబుగారి చెవికి సోకింది. ఆయనకి అరికాలుమంట నెత్తికి ఎక్కి చిందులుతొక్కడ మారంభించాడు. అర్థం పర్థం లేని వాగుడురాయుళ్ళు, స్కూలుగుంటలు, ఎంతో ప్రాముఖ్యతగల సాంఘిక సమస్యలమీద తగుదునమ్మా అని అభిప్రాయాలు ప్రకటించబూనడం ప్రమాదకరం. స్కూలుపుస్తకాల పొలిమేరలనైనా దాటని వీళ్ళు, యిల్లాటి సమస్యలలో వేలుబెట్టబూనడం దేనికిచెప్మా అని ఆశ్చర్యం ప్రకటించారు.

Akella Raghavendra's Onlineias.com

ఆశ్చర్యం క్రోధంగా మారింది. ఇందుకు తగిన కారణం లేక
పోలేదు. ఆయనభార్య ఎంతో మంచిది. నెమ్మదైనది. పరదాను
తీసి బయటకు తొంగిచూసి ఎరగని మానవతి. ఆమె జనానా
జీవితంలో యింతటి నిస్తబ్దత పేరుకుని వుండడం మునసబుగారి
కేమీ మనస్కరించలేదు. అందుకు విరుగుడుగా, నాజూకు
భోగంపిల్లను సంపాదించి, కాలక్షేపంకోసం తన భార్యచెంత
వుంచుకున్నారు. ఒకానొక జిల్లామునసబుగారి మూఢాభిప్రాయా
లంటూ తీవ్రమైన విమర్శనావ్యాస మొకటి ఆ మర్నాటి
స్థానిక దినపత్రికలో వెలువడింది. జిల్లామునసబేకాక, ప్రోనాచ్
వకీళ్ళ నందరినీ, మాతృదేశ విద్రోహులుగా ఆ పత్రిక చిత్రిం
చడం మొదలుపెట్టింది. వ్యాసకర్త ప్రొఫెసరుగారే!

ఈ వ్యాసం పెద్దలలో సంచలనం కలిగించింది. ఊళ్ళో
గొడవ హెచ్చింది. ఎక్కడచూసినా యిదే ముచ్చట వినిపించ
సాగింది; ఇదే చర్చతో సందడిగావుంది ఊరు. మున్సిపల్
కౌన్సిల్‌లోను, దేవస్థానం బోర్డులలోను సభ్యులమధ్య వాదోప
వాదాలు పెరిగి రెండుముఠాలుగా చీలిపోయారు. కొందరు
ప్రోనాచీయులు: మరికొందరు యాంటీనాచీయులు. ఇరుపక్షా
లకు వాదన ముదిరి, చిట్టచివరకు చేతులు కలపడందాకా
వచ్చింది. కేకలు వేసుకోడంతో ఆరంభమయిన యీ వ్యవ
హారం పీకలు పిసుక్కునేవరకూ పెరిగింది. ఈ ఉద్రిక్త పరి
స్థితులకు తాళలేక, ఊళ్లోవున్న ఆ ఒక్క క్లబ్బూ, రెండు
క్లబ్బులై డబ్బులేక పోవడంచేత, దివాలాతీస్తాయా అని భయ
పెట్టసాగాయి. భోగంపడుచులకు ప్రోనాచ్ వకీళ్లంటే వాళ్లు

Akella Raghavendra's
Online-ias.com

జ్యోతి యిచ్చేటంతటి అభిమానం పుట్టుకొచ్చింది. తమకోసం, తమ పరువుప్రతిష్ఠల్ని నిలబెట్టడంకోసం, రెండు పక్షాలుగానైనా చీలిపోయి, ఎంతైనా సాహసం చూపిస్తున్నారు; తమ ప్రియురాళ్ళమీద వారి కెంతటి దయాభిమానాలో! దీనికి ప్రతిఫలంగా, యశోచితమైన ఆనందాన్ని ప్రోనాచేవారికి భోగంపడుచులు అడపాతడపా అందిస్తూనే వున్నారు. కాని సంస్కరణవాదుల పేరుచెబితే, సానిపిల్లల వాళ్లో గంగవెర్రులెత్తుతోంది. వాళ్ళలోవాళ్లు సంస్కర్తలనుగురించి ఎకసక్కెలాడుకుంటున్నారు; తప్పెటబాజా కడుతున్నారు; యాంటీనాచీయులు, సరసం తెలియని మోటుమనుషులు, ఇదేమిటీ ఖర్మ! వీళ్ళ మొహంకాని, భోగంవృత్తి అరికడతామంటా రేమిటి? శృంగారరసాస్వాదన చేయలేని పరమ బభ్రాజమానులే వీళ్లు! 'దుర్మార్గులమ్మా, దుర్మార్గులు వీళ్ళు' అనే ప్రచారం విరివిగా సాగిపోజొచ్చింది.

ఈ ప్రచారాన్ని రంగనాథయ్యరు సుతరామూ లెక్కచెయ్యలేదు. ఎలాగో అవకాశంచేసుకుని, పాఠం మధ్యను ఆపి, విద్యార్థుల మనస్సులను 'సాల్ట్సు సొల్యూషన్స్'నుంచి మరల్చి, సరాసరి పడుపువృత్తిని చేటలతో చెరుగుతూ విమర్శించేవాడు. సమాజంలో భోగంపడుచులు 'సేఫ్టి వాల్వ్స్' వంటివారు; ప్లేగులా వ్యాపించిన యీ అవినీతి రూపుమాసిపోక తప్పదు. ఇందుకు యువకులు సంసిద్ధులుకావాలి. నైతిక పతనావస్థనుంచి దేశాన్ని విద్యార్థు లుద్ధరించాలి. ఇదీ అతని ప్రబోధ సారాంశం.

Akella Raghavendra
Online-ias.com

ఆయన ప్రబోధాన్ని క్లాసులోని విద్యార్థులు జాగ్రత్తగా వినేవారు. కాని 'చందర్' అనే విద్యార్థికిమాత్రం యిది రుచించలేదు. చందర్ గొప్ప భూస్వామి బిడ్డడు. ఎప్పుడూ చేతిములాగ్గా డబ్బు ఆడుతూవుండేది. గుడ్డిగా చెవులొప్పజెప్పి ప్రొఫెసరు చెప్పే ప్రతీమాటకూ బుర్రూపుతూ క్లాసులో కూర్చునే విద్యార్థి అంటె అతనికి తలనొప్పి. ఆయన చెప్పే ప్రతివిషయాన్నీ తూచి, పరీక్షించి నిగ్గుదేల్చుకోవాలి. ఇది ఎంతవరకు ఆచరణయోగ్యం? ఏదో భాగాలలో అసంగీకారమో, ఒక భాగంపడుచును, మైక్రోస్కోపుముందు పుంచి ఎనలైజ్ చేసి చూస్తేనే తప్ప అమీతుమీ తేల్చుకోరాదు. ప్రయోగం, పరిశోధన, ఋజువు సాధ్యపడనిదే ఏదీ సిద్ధాంతంగా చెప్పకూడదు. ఈ పట్టుదలతోనే, కంటికి యింపుగా కనిపించిన సరళ అనే పిల్లను చేరదీశాడు. సరళ ఊరందరి మనసులోనూ పడినపిల్ల; చక్కని మనిషి; తీయని కంఠస్వరం; శాస్త్రీయ సంగీతాన్ని చక్కగా అభ్యసించింది. తన నాజూకు కొస వేళ్ళతో వీణను మీటుతుంది; ఏదో సమయాలలో, ఉత్సవాలలో, ఏదో పాటలను, పద్యాలను పాడాలో నేర్పుగా నేర్చుకుంది. ఎవరికీ రానన్ని, సంస్కృతశ్లోకాలు, తెలుగు పద్యాలు, కృతులు నోటికి ధారాళంగా వచ్చును. ఈ పిల్లపై చందర్, మానవపరిణామ శాస్త్రపరిశోధనకై ప్రయోగాలు చేస్తున్నాడు; పరిశోధన యింకా పూర్తికాలేదు. దిక్కుమాలింది, ఎప్పటికప్పుడే సరికొత్తవిషయాలు, సమస్యలు పరసపరసగా పుట్టుకురావడంతో పెద్ద యిబ్బంది కలిగింది. శాస్త్రతృష్ణ జాస్తీ కాజొచ్చింది.



Akella Raghavendra
Online-ias.com

సరళతో తను క్లాసుమేటు ఎక్స్‌పెరిమెంట్సు చేస్తున్నాడనే సంగతి కొంతమంది విద్యార్థులు పసికట్టారు. వీరిలో కొంతమందిని చందర్ తన అనుయాయులుగా మార్చగలిగేడు. కొందరు పెద్దలు అతని ప్రయత్నాలను అభినందించారు. లేబరేటరీలో పరిశోధనకు తగిన వాతావరణం లేదు; ఈ వాతావరణంలో అన్నీ సదుపాయాలే అని, స్నేహితులు ఎంతో యిదిగా అతన్ని మెచ్చుకుంటున్నారు. ఈ నూత్న పరిశోధనకోసం చందర్ రచించిన సూత్రవివరణ అమోఘమయినదనీ, లేబరేటరీలో దుర్వాసన కొట్టే సల్ఫ్యూరిక్ యాసిడ్, హైడ్రోజన్లకంటే, అగరు అత్తరుల వాసనలు సరికొత్త మార్పులని అంగీకరించారు. కాని క్లాసులోమాత్రం పెద్ద ప్రమాదం వచ్చి పడింది. నీతివాదులకు వీరి పద్ధతి నచ్చలేదు; మధ్యను ఖాళీగా ఒక బెంచీ విడిచివేసి, దూరంగా వేరే ఒకమూలకు చేరిపోయారు. క్లాసులో రెండు వర్గాలు ఆరంభమయినాయి. దీనికి కారణం బోధపడక మొదట ప్రొఫెసరు కంగారుపడ్డాడు. చివరికి తెలుసుకొని మండిపడ్డాడు. వేశ్యలమీద సాధారణంగా అతనికుండే క్రోధం, అసాధారణమై, స్త్రీలలోని అలసత్వాన్ని చూసి ఉపయోగించుకుంటోన్న ప్రోనాచ్ వాదులమీద అగ్గి కురిపించేవాడు.

## ౨

రంగనాథయ్యరు గ్రీకులవంటి సౌందర్యారాధకుడు. ప్రతీరోజూ స్వర్ణరేఖానదీతీరాన షికారు తిరిగేవాడు. లోయ చుట్టూ చిందరవందరగా గడ్డితో పచ్చగా రాతిబండలు వున్నాయి. అక్కడే గున్నమామిడితోపులు, చింతచెట్లూ

భీతావహంగా కనిపిస్తున్నాయి. తోట దాటినతరువాత ఏపుగా పచ్చికబయలు సముద్రంలా కనిపిస్తున్నది. దాని నడుమను నావలా ఒక పెద్ద కొండ; కొండమీద పురాతన దేవాలయం, గాలిగోపురాలతో, ఎన్నో శిఖరాలతో, విమానాలతో వెలిసింది. ఈ వాతావరణం ప్రొఫెసరు నాకర్షించింది. ప్రతి సాయంకాలం అక్కడనే తచ్చాడుతూ, స్నేహితులతో పిచ్చాపాటీ చెప్పుకునేవాడు. కవిత్వం, విజ్ఞానం మున్నగు విషయాలను శిష్యులతో చర్చిస్తూ వుండేవాడు. తన భార్యకు తను తలపెట్టిన గృహసంస్కరణలు నచ్చలేదు; నచ్చక ఊసుపోంటు బావుణ్ణు. లేనిపోని బెడదలకు తన మగడు పోతున్నాడని ఆవిడ చిర్రుబుర్రు లాడేది; సాధించేది. ఇంతకీ యిప్పుడప్పుడేపోయి, గయ్యాళి భార్యతో గిల్లికజ్జా తెచ్చుకోడం ఎందుకని. ప్రొఫెసరు బాగా చీకటిపడేవరకు, అక్కడనే షికారు తిరిగేవాడు. ఈ సమయంలోనే ఒక నిండు జవ్వని, అదే దేవాలయానికి వచ్చి స్వామిని దర్శించుకునేది. ఆ పిల్ల సరళేనని తెలుసుకొని సంస్కర్తలంతా సంబరపడ్డారు. ఆ పిల్లలో యింతటి హఠాత్పరిణామం కలగడానికి హేతువు తమ ఉద్యమప్రభావమేనని గర్వించసాగారు. అనుమానమేమీ లేదు. తను చేసిన పాపాలకాలమ్మాయి పశ్చాత్తాపపడుతోంది. వచ్చేజన్మలోనైనా సరళ, గౌరవప్రదమైన గృహిణిగా వుంటుందని ఆశించారు; కాని... హరిహరీ! ... సరళ కెన్నటికీ ఆ తలంపే లేదనీ, ఆవిడ దేవాలయానికి రావడం ప్రొఫెసరును, అతని స్నేహితులను ఆకర్షించడానికేననీ, నేను చూచాయగా చెప్పవలసివస్తున్నందుకు పాపం శమించుగాక !

Akella Raghavendra
Online-ias.com

ఒకనాటి సాయంకాలం. సూర్యుని బంగారు కాంతి చుట్టూ పడుతోంది. అందమైన మొఖమల్ వంటి ఊదారంగు చీరె కట్టుకుని, పసుపుపచ్చని సిల్కు ముసుగుతో, తళతళ మెరిసే జరీ అంచులమధ్య చూడచక్కని చిన్నది, దేవాలయానికి వచ్చింది. వచ్చి కొండమెట్లు దాటుతూ, కిందకు చూసింది. "ఓహో! ఏమా సౌందర్యరాశి!" ప్రొఫెసరుగారి ఆశ్చర్యం చూసి అంతా మౌనంవహించారు. "అహా! ప్రేమతో తొణికిసలాడే ఆ దృశ్యాన్ని రంగులలోకి మార్చాలంటే చిత్రకారుని కెంతటి ప్రతిభ కావాలి? అతని ఊహకు అందని దృశ్యమిది!" రంగనాథయ్యరు ఆనందం పట్టలేకపోయ్యాడు; ఉద్రేకం ఉప్పొంగుకువచ్చింది. కూడావున్న పండిత మిత్రులను ఉత్సాహపరచాలనే సంతోషంతో నాలుగు శ్లోకాలు చదివి వినిపించేడు: వనదేవతల, నదీకన్యల సౌందర్యాన్ని అభివర్ణిస్తూ వారిని ఆహ్లాదపరిచాడు. అతనేమో రసాయన శాస్త్రజ్ఞుడు (కెమిస్ట్రీ)కి సంబంధించిన పడికట్టురాళ్లవంటి సిద్ధాంతాలు, ఏవేవో అంకెలు, లెక్కలను అంటిపెట్టుకొక అతనిలాంటివిషయాలలో దిగకూడదని నా అభిమతం. కాని ఆకర్షించే సౌందర్యరాసి, ఎదుట మసులుతోన్నపుడు కవిహృదయంవున్న ఎంతటి ఆజన్మవేదాంతికయినా మనసు చెదరకతప్పదు.

ఇంతటి అందమైన మనిషిసంగతి పూర్తిగా తెలుసుకోవాలనే కుతూహలం రానురాను అతనికి మిక్కుటమయింది. కుతూహలం కోరికగా మారింది. మనసు మనసులో లేదు. అతని అంతరాత్మ యిలా ప్రశ్నించింది:

'ఆవిడ ఎవరో తెలుసుకుందుకు నీకెందుకా ఆరాటం?'

Akella Raghavendra's Online-ias.com

'ఎందుకేమిటి! సౌందర్య మన్నది స్తుతించతగ్గదే. ఇందులో వచ్చే ప్రమాద మేముంది?' తనను తాను సముదాయించుకున్నాడు. అంతరాత్మ మళ్ళీ ఏమీ ప్రశ్నించలేదు. ఆ సాయంకాలమల్లా అక్కడే వుండిపోయాడు. గుడిలో స్వామివారికి పవళింపుసేవ అయిపోయినతరువాత గుడి తలుపులు మూసివేస్తారు. అంతవరకు, ఆమెను చూస్తాననే ఆశతో, అక్కడనే మాట్లాడుతూ వుండిపోయాడు. కాని ఆవిడ కనిపించలేదు!

నిరాశతో యింటివైపు దారితీశాడు. అంతా నిశ్శబ్దం. ఎవరూ ఏమీ నోరు కదపడం లేదు. నడుస్తూ దారిమధ్య యిలా ప్రశ్నించుకున్నాడు: 'మళ్లీ సోమవారం, ఆ పిల్ల కోవెలకి వస్తుందంటావా? రాదంటావా?'

"కబడ్దార్! పాపం పుణ్యం ప్రపంచంలో వున్నాయనే సంగతి స్మరించుకో" అంటూ అతన్ని హెచ్చరించినట్లయింది. గద్దించినట్లయింది అతని అంతరాత్మ. ఎక్కడలేని ఆత్మాభిమానం ముంచుకువచ్చి 'రంగనాథయ్యాకు, యిలాంటి మనశ్చాంచల్యాల కతీతుడు!' అని సమాధానమిచ్చాడు.

మళ్లీ సోమవారం వచ్చింది. మిత్రులను వెంటబెట్టుకొని ప్రొఫెసరు కొండమీదకు షికారు వెళ్ళేడు. ప్రకృతి నిశ్చలంగా వుంది. కళకూ, శిల్పానికీ గల భేదాలను వివరిస్తూ మాట్లాడుతున్నాడు. ఎదుట కొండ; దాని శిరస్సున కిరీటం వుంచినట్లున్న దేవాలయం ఎంతో కన్నుల వైకుంఠంగా వున్నాయి. 'తిరిగీ ఆ సౌందర్యరాశి కంటికగుపిస్తే ఎంత బాగుండును' ని దేవాలయంవంక రెప్పవాల్చకుండా చూస్తున్నాడు. కాని వెంటనే

Akella Raghavendra's Online-ias.com

అతని ఆత్మాభిమానం గాయపడ్డట్లయింది. మనోగర్వం అతిశయించింది. 'ఇలాంటి వేవీ నేను లెక్కచేయమన్నా చేయ'నను కున్నాడు. "ఆమె ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి తప్ప దీనిలో దోషమేముంది?" అని ఎదురుప్రశ్న వేసుకున్నాడు. కాస్సేపు అటూ ఇటూ చూచేసరికి సరళ ప్రత్యక్షమయింది. గుండె లదురుతున్నాయి. రెండు నిముషాలపాటు కొండశిఖరాన నించుని, సరళ అటూ ఇటూ చూసింది. దిగువను స్వర్ణరేఖానది ప్రవహిస్తూ వచ్చి ఒక బాడరాయిచుట్టూ సన్నగా చీలిపోయింది. ఆ బండరాతిమీద మాట్లాడుతూ కూర్చున్న ప్రొఫెసరు, అతని మిత్రులు సరళకు కనిపించారు. సరళను చూసి అతనిక ఉండబట్టలేకపోయాడు. "ఆ చిన్నది ఎవరై వుంటుందయ్యా!" అని బైటకే అనేశాడు. అర్థవంతమైన దృక్కులతో ఒకరినొకరు చూసుకుని మిత్రులు మౌనం వహించారు.

కంఠం సవరించుకుని అయ్యరు పద్మవర్తు గీతం పాడుతూ ఉదహరించాడు:

"తొలుత నామె నా చూపుల దొరలునపుడె
మగువ ఆనంద దివ్యమూర్తిగ స్ఫురించె!"

కన్నులు మూతలుపడి యోగనిద్రలో వున్నట్లనిపించింది. బౌద్ధ దేవాలయాలు, ఆరామాలను గురించి ముచ్చటిస్తోన్న వ్యక్తి హఠాత్తుగా ఆగిపోయాడు. ఎదురుగా నిలబడ్డ ఆ అందాలబరిణ ఎవరో తెలుసుకుంటేనేకాని ప్రాణం కుదటపడదు; మనశ్శాంతిలేదు. మళ్ళీ ఉపన్యాసం సాగేటట్లులేదు. అందువల్ల స్నేహితు డొకడు సాహసించి "అదా? అది వొట్టి

Akella Raghavendra
Online-ias.com

వ్యభిచారిణి ! పేరు సరళ." ఈ మాట విని గుండె నీరసించి పోయింది. "అంతటి అందమైన సూర్యతేజస్సు వెనక ఎంతటి అంధకారం!" అతని విభ్రాంతికి మేరలేదు. "పాపపంకిలమైన ఆ స్త్రీపట్ల తన అమూల్య సౌందర్యసంపదంతా వినియోగించే ప్రకృతి ఎంత అసంబద్ధం!"

హృదయం ఎందుకో నీరసించినట్లయింది; అతనిలో యేదో అస్పష్టమైన భావం ఉదయించింది. దూరంలో వినిపించే ధ్వనిలా వినిపించసాగింది. తలుచుకుంటే యీ భావం రమ్యంగా వున్నట్లుంది; మనసు కదో తృప్తినిస్తోంది. ఆశను కల్పించి ఉన్మాదిని చేస్తోంది. 'తనకు సరళ సునాయాసంగా లభిస్తే!......' ఈ భావం తనలో జనించి క్రమేపి జయిస్తున్నట్లు అతనికే తెలియడంలేదు.

## 3

సరళ ! ఎంత అందాలరాశి ! ఎవరోకాదు; ప్రతీరోజూ విద్యార్థుల తీవ్రవిమర్శకు గురవుతోన్న పిల్ల. ఆ పిల్లను చూసినప్పట్నుంచీ, విశేషించి ఆవిడ సరళేనని తెలుసుకొన్నది మొదలు, ప్రొఫెసరు మనసు అల్లకల్లోలమయింది. హృదయంలో, సంఘర్షణ ప్రారంభమయింది. గతించిన తన పసితనపు రోజులు, చదువుకునేనాటి స్మృతులు జ్ఞప్తికి వచ్చాయి.

ఇల్లు విడిచి, పుట్టిన ఊరు వదిలి, దూరంగా ఎక్కడో చదువు; ఏకాకిజీవితం; తెరిచింది మొదలు, మూసేవరకూ, పుస్తకంమీదనే ఏకాగ్రత. తన చదువూ, తనూ తప్పిస్తే మరో



Akella Raghavendra's Online-ias.com

ప్రపంచం కనిపించలేదు; వినబడలేదు. అయితే నేమి, పరీక్ష లలో క్లాసులు వచ్చాయి. జీవితంలో మంచి ఉద్యోగం లభించింది. నిక్షేపంలాంటి జీవితం. విద్యార్థిగా ఉంటున్నప్పుడు జీవితంలో ఒక్కొక్కసారి ప్రకృతిలో తన్మయీభావం కలిగేది. ప్రకృతీ, జీవితం శృంగారమయంగా గోచరించేవి. ఈ శృంగార భావం యిట్టే పుట్టి అట్టే మాయమయేది. విజ్ఞానశాస్త్రపాఠాల రొకటిపాట, ఉత్సాహం ఉడిగిన జీవితం, యీ తన్మయీ భావాన్ని నశింపచేశాయి. సంఘ సంస్కరణ పోరాటాలను వేదికలమీదను, పత్రికలలోను కొనసాగిస్తూ ఖ్యాతి నార్జించ జూచే హిందూ విద్యాధికుల ఆలోచనలనే అతని బుద్ధి నేటికీ అంటిపెట్టుకొనివుంది. గురువుల బోధలను యథాతథంగా నిజాలుగా స్వీకరించాడు. మద్రాసులో తనతో తిరిగే స్నేహితుల భావాలన్నీ అతనికి పథ్యంగా కనిపించసాగాయి. పుస్తకాల లోని 'రెడీమేడ్' అభిప్రాయాలను సిద్ధాంతాలుగా స్వీకరిస్తూ, ఆ ఆలోచనల వాతావరణంలో మసులుతున్నాడు. ఇంతకు భిన్నమైన అభిరుచులను అతని జీవితం చవిచూడలేదు. కొన్ని సిద్ధాంతాలు, నమ్మకాలు ప్రోఫెసరుకున్న మాట నిజమే. కాని అవి అనంతమైన జీవిత సంఘర్షణనుంచి జనించినవి కావు. అందువలన బలీయమైనవి కావు. లేకుంటే భోగంపిల్ల సరళ కనీకనిపించగానే, యిట్టే అతని మనసుకు 'ఎర' వేసినట్లవు తుందా ! జీవితంలో సంఘర్షణ ప్రారంభమైంది. ఇది సంఘర్షణ మాత్రమే కాదు. నువ్వా, నేనా అని తేల్చుకోవలసిన పరీక్ష !



Akella Raghavendra Online-ias.com

ఆమె మూర్తి కన్నులకు కట్టినట్లయింది. సరళ కోమల శరీరం క్షణ క్షణం అతని మనసును పీడిస్తున్నది; ఆలోచనలను వేధిస్తోంది. విశ్వాసాలను వమ్ముచేస్తోంది. 'సుందరమగు వస్తువు సతత మానందదాయకమగును' అని తను ఎక్కడో చదివిన రసాత్మకవాక్యం జ్ఞప్తికి వచ్చింది. ఈ ఆనందజనక హేతువు, వాక భోగంపిల్ల అయితేనేమి? తను అనుకోకుండా, ఒక పిల్ల భోగంకులంలో జన్మించిన మాత్రాన, మానవులు ఆమెను ఏవగించుకుని, నేరస్థురాలికిమల్లే శిక్షించవచ్చునా? లోకంలో అనేకమంది దురదృష్టవంతులున్నారు కదా, వారిని మనం కనికరిస్తున్నామా, లేదా? పోనీ వారికిమల్లే భోగం వారిని మానవులు ఎందుకు దయతో చూడకూడదు? అందులోనూ సరళవంటి పిల్లను! ఇంతటి అందగత్తెను విచ్చలవిడిగా విహరించనిస్తే, సంఘమూ పాడవుతుంది; ఆవిడా చెడిపోతుంది. అలాంటప్పుడు ఆమెను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రేమను, కరుణను, తెలివిని, చివరకు ధనాన్నయినా సరే ధారపోసి ఆమెను ఉద్ధరించాలి. భోగంపడుచుతో మాట్లాడితేనే మహా పాపం అనుకోవడం ఎంత తప్పు! సమాజ రుగ్మతలకు చికిత్స చేయవలసిన డాక్టరు సంఘసంస్కర్తే!

ఈసారి మళ్ళీ కనిపించింది సరళ. తెల్లని చీరకట్టుకుంది. చేతిలో వెండి పూలసజ్జ పట్టుకుంది. గుడిలోనికి వయ్యారంగా నడుస్తూ వెడుతోంది. కోవెలలో సరళ పూజచేయించడంకోసం వెడుతోందని అతను ఊహించాడు. విగ్రహందగ్గర యీపాటికి నిలబడివుంటుందని భావించాడు. నిజంగా ఆమె ఎలా వుంటుందో! దూరపుకొండలు నునుపు: దగ్గిరకెడితేసరి

Akella Raghavendra
Online-ias.com

మనిషి లోటుపాటులు, లోటుపాట్లు తెలిసి వస్తాయి. ఆమె కురూపి కావచ్చునేమో! ఆమె ముఖభంగిమలు వికృతంగా కనిపించవచ్చును. దూరం అనేది వీటిని కప్పిపుచ్చుతుంది. ఆమె అంద వికారంగావుంటే, తను చేయగలిగేదేమీ లేదు; అలా కాక అందంగా వుంటే?.....ఆహా! ఆదర్శప్రాయమయిన అందం భోగపిల్లలో వుండడం అసంభవం! అందమైందనే సత్యం, మరుగుపరచలేనిది. ఇంతకీ ప్రయోజనమేమిటి? ఏది ఏమైనా యీ భోగంపడుచును సంస్కరించి తీరాలి.

భావాలను తరచుకుంటూ రంగనాధయ్యరు కొండ మీదకు దాటి తీశాడు. దగ్గరదారిని కోవెలలోనికి అడుగు పెట్టాడు. భక్తులతో గుడి కోలాహలంగావుంది. చోటు చేసుకొని, సరళకు కొంచెం పక్కగా నిలబడి చూస్తున్నాడు.

జీవితంలో ఒక భోగంపిల్ల పక్కను తను నిలబడడం యిదే తొలిసారి. మొహం ఎత్తి సరళను చూసేసరికి చటుక్కున మూడు విషయాలు స్ఫురించాయి. మొదటిది: దేవతాస్త్రీల అందాన్ని సరళ, పుణికి పుచ్చుకుంది; రెండోది: ఆమె దైవభక్తి అపారం; మూడో విషయం: మహాశివుడు అర్ధనారీశ్వరుడై స్త్రీ పురుష సమాన హక్కులను లోకానికి చాటుతున్నాడు; స్త్రీలూ, పురుషులూ సరిసమానమే! అందుకు అర్ధనారీశ్వరుడే సాక్షి. సరళ సహచర్య భాగ్యం లభిస్తే ఎంతో బాగుండును. ఆ ఆనందం అనుభవించాలనే కోరిక అతనిలో ఆశగా పరిణమించింది. ఆత్మను లతవలె అల్లుకుంది. అటువంటి మనోహరవిగ్రహంలో ఏ క్రూరత్వమూ యిమిడివుండదు. సరళలోనే దుష్టస్వభావం వుంటే ఆకాశంలో

Akella Raghavendra
Online-ias.com

మెరిసే నక్షత్రాలలోకూడా స్వచ్ఛత లేదన్నమాట! సూర్యుని తేజస్సు చీకటి కావాలని దాని అర్థం! ఉదారతాజనకమైన ఆమె సౌందర్యం నిర్మలానందమయం. దానినింకా ఉదాత్తంగా గంభీరమైనదిగా మార్చడమే మానవకర్తవ్యం.

నాటి రాత్రి అతనికి నిద్రపట్టలేదు. రాత్రంతా శివరాత్రిలా గడుపుతూ, ఎన్నెన్నో ఊహాలతో, భోగం పిల్లలను ఎలా సంస్కరించాలనే ఆలోచనలతో పథకాలను వేస్తూ బిత్తరపోయాడు. నిజపత్ని జ్ఞప్తికి వచ్చింది. ఆమెను ప్రేమించడం అతనిధర్మం. పుట్టింటికి పంపించమని తనను ఎంతో యిదిగా కోరుతుంది; ఎన్నాళ్లైందో పాపం, ఆవిడ పుట్టింటికి వెళ్ళి! పంపిద్దామంటే దూరంకదా! దూరమయినా, భారమైనాసరే, ఈసారి పంపించివేయాలి; తప్పదనుకున్నాడు.

ఆ మర్నాటి ఉదయం కాలేజీలో ప్రిన్సిపాల్‌గారిని కలుసుకున్నాడు. ఆయనతో మాట్లాడుతూ, 'పడుపువృత్తిని అరికట్టడమెలాగ' అనే విషయం ప్రస్తావించాడు. బస్తీలో తన తమ్ముడున్నాడు. అతనికి యీ విషయమై ఒక సభను ఏర్పరచవలసిందిగా ఉత్తరం రాద్దామన్నాడు. ఆ సభలో 'విముక్తి సైన్యాన్ని' దళాలుగా నిర్మించుకోవచ్చును. ఈలోపున, కొన్ని ప్రయోగాలు, పరిశోధనలు స్థానికంగా చేసి చూసుకోవచ్చును.

"సమాజానికి అతి ప్రమాదకరంగా పరిణమించిన భోగంపిల్లను చూసి, కొంత పరీక్షిస్తాను."

"ఎవరినీ? భోగంపిల్లనా?" గతుక్కుమని ప్రిన్సిపాల్ ప్రశ్నించాడు.

"అవును."

"సరళ నేనా?"

"పోనీ ప్రయత్నించి చూస్తానూ!"

"మనోవికారాలకు లోను కాకూడదు ప్రొఫెసర్! మన లాటివాళ్ళం, ఆకర్షణల దరిదాపుల్కైనా పోరాదు; మంచి వాళ్ళకీ పద్ధతి మరీమంచిది."

ప్రొఫెసరుగారి మోము వివర్ణమైపోయింది. రోషం గొంతుకలో ప్రతిధ్వనించింది.

"నా దారిని ఎంతటి విషయలోలుడు అనుసరించినా మారకమానడు."

ఇంతకాలంనుంచీ ఆయనను ప్రిన్సిపాల్ గారు, తన సోదరునివలె అభిమానిస్తున్నారు; కన్నకొడుకులా ప్రేమిస్తున్నారు. ప్రొఫెసరుది రసార్ద్రహృదయం; ఏం ప్రమాదం కొని తెచ్చిపెడుతుందోనని ప్రిన్సిపాల్ గారి భయం;

"ప్రమాదాలేమీ రాకూడదని ఆశిస్తున్నాను; నీ ప్రయత్నం సఫలమగుగాక!"

రంగనాథయ్యరుకీ ఆశీర్వచనాలు, హెచ్చరికలుగా కనిపించి, మనసును గిల్లినట్లయింది. చికాకు పుట్టుకొచ్చింది. ఆత్మగౌరవం గాయపడ్డట్లు ఫీలయ్యాడు. పతితుల నుద్ధరించాలనే పైపై ఆలోచనల మధ్య నిగూఢమైన ఒక కోరిక, అతనికి తెలియకుండానే, పుట్టుకొచ్చింది; ఆ యిచ్ఛ బలంగా పెరిగి సరళవైపు ప్రవాహంలా పరుగులు తీసింది.

తనకు ప్రత్యామ్నాయంగా ఎవరినైనా యీసత్కార్య సాధనకు వినియోగించుకోవాలి. ఈ తలంపు అతని కెంతో ఊరట కలిగించింది.

౪

ఈ రాచకార్యాన్ని చదరంగంలా నడిపించగల యుగంధరులెవరు? వరస వరసనే మిత్రులను స్మరణకు తెచ్చుకోగా, విశ్వనాథశాస్త్రి మనసుకు తట్టేడు. అతను మంచి పండితుడు. సమయా సమయాలనుబట్టి జాగ్రత్తతో మెలగవలసిన మనిషి. ఎదుటవారి అభిప్రాయాలు, అవి ఎంత అవకతవకగా వున్నా సరే - ఇట్టే ఆమోదిస్తూ తెలివైనవాడిగా ప్రఖ్యాతిని సంపాదించాడు. ఆంగ్ల విద్యాధికులతో సరిసమానంగా మసులుతున్నాడు. అన్నింటికీ అవుననవుననంటూనే, తన పని కొనసాగించుకోగల ఘనాపాటి. ఇతనే తన "విముక్తిసైన్యానికి" ప్రప్రథమ సైనికుడు. విశ్వనాథశాస్త్రిని రిక్రూటుచేస్తే తన పని సుగమమవుతుందని ప్రొఫెసరు ఉబలాట పడుతున్నాడు. కాని యిదంతా విన్న శాస్త్రికి యీ ప్రణాళిక ఎందుకూ కొరగాదనిపించింది. రంగనాథయ్యరువంటి వెర్రిమాలోకపు మనిషి ఎక్కడైనా వున్నాడా! అయితే చేజిక్కిన వ్యవహారమూ, చేజిక్కని వ్యవహారమూ అని శాస్త్రి ఆలోచించుకోసాగాడు. డబ్బుతో కూడిన వ్యవహారం; డబ్బుచేదా? గలగల మంటూ అది చేతిలోపడితే శాస్త్రి సాధించలేని పనిలేదు. ఎంతటి విరుద్ధమతమైనా శాస్త్ర సమ్మతమేనని సమర్థించగల పండితుడు. గ్రంథాలనుంచి అనేక సూత్రాలను, యుక్తులను ఎత్తి చూపిస్తూ సప్రమాణంగా తన వాదనను నిరూపించుకోగలడు. వేదాలు బ్రహ్మసృష్టి కాదనీ, కేవలం మానవ ప్రోక్తములేననీ ఏనాడో అంగీకరించాడు. పురాణాలు వట్టి అభూతకల్పనలేనని

Akella Raghavendra's
Online-ias.com

తేల్చివేశాడు. మానవ పరిణామవాదంలో తనకుగల నమ్మకాన్ని నలుగురిలోనూ ప్రకటించుకున్నాడు; కాని మనిషినీ, కోతినీ ఒకే వంశవృక్షాని కెక్కించడం అతనికి వింతనిపించి, తనలోతాను నవ్వుకున్నాడు.

భోగంవృత్తి నిర్మూలింపబడాలనే వాదన ఎలాగో ఒక లాగ అతనికి నచ్చింది. ఈ ఉద్యమం నలుమూలలా విస్తరించ వలసిందే. దేశంలో సానివాళ్లుండకూడదు. ముందుకు ఉరకలు వేసి పోతున్న నాగరికతకు, వేశ్యల ఉనికి ఆటంకం. ఈ ఆటంకాన్ని తొలగించేందుకు, ప్రచారం అవసరం.

ఒక శుభదినాన్న ఈ పవిత్ర ప్రచారభారం శాస్త్రి మీదకు వచ్చిపడింది. అంతట్లోనే సంఘ సంస్కరణ కుపక్రమించాడు. నవజీవిత గృహప్రవేశం చేస్తూనే, ఏభయిరూపాయిల సంభావన పుచ్చుకున్నాడు. తనకు ప్రొఫెసరెందు కింత మొత్తం యిస్తున్నాడనే సంశయం శాస్త్రికి కలగకపోలేదు. సంఘ సంస్కరణకంటే యిందులో ఏదో స్వార్థం వుండకపోతే యింత పెద్ద మొత్తం ఎందుకిస్తాడు!

రెండువారాలపాటు సరళకు శాస్త్రి భగవద్గీత చదివి వ్యాఖ్యానం చెప్పాడు. స్త్రీల పాతివ్రత్యాలను చాటే పురాణ ఘట్టాలను యిద్దరూ కలిసి చదివారు. కాని యీ రెండు వారాల శ్రమ వట్టి నిష్ఫలమైంది. భోగంసమస్యమీద జరిగే చర్చలలో ఆమెదే పైచేయిగా కనిపించింది.

"ఆవిడవన్నీ యక్షప్రశ్నలండీ! 'చంద్రవంశపురాజుల నెత్తురు, సానివాళ్ళదే కదటండీ' అని ఆవిడడిగే సరికి నా నోరు మూతపడిపోయిందంటే నమ్మండి."

Akella Raghavendra
OnlineIAS.com

" అయితే ఏం జవాబిచ్చావు ? "

" పురాణాలన్నీ అబద్ధాలనీ, మర్కటాలనుంచి మానవులు కలిగేరనే పరిణామవాదమే నిజమనీ, చెప్పేద్దామనుకున్నాను; కాని ఊరుకున్నాను."

కొంచెం తటపటాయించుకుని శాస్త్రి, ప్రొఫెసరు కేసి చూస్తూ :

" ఆ పరిణామవాదం ప్రకారం వారకాంతలకు సమాజంలో స్థానం లేదని రుజువుచేద్దామని నా తాపత్రయం."

" దానిజోలికి యిప్పుడప్పుడే పోకండి; కోతులతో ఉపన్యాసం ప్రారంభిస్తే అల్లరి పాలవుతుంది వ్యవహారం."

" అయితే ఏమిటి సాధనం ? "

" కాస్తైనా లోకజ్ఞానం వుంటేనేతప్ప, పరిణామవాదం సులువుగా బోధపడదు; ముందు కాసిన్ని సిట్టకథలు చెప్పి ఆకర్షించరాదూ ? "

" ఆ పని చెప్పడానికి సులువే; చేయడం కష్టం. మీలా నేను యింగ్లీషు చదువుకోలేదాయె ! సరళతో మహాచిక్కు. ఆవిడ తలలో అన్నీ ధర్మసందేహాలే, సరస్సులో వికసించే వసంతకాలపు పద్మాల్లా."

కొన్ని వారాలు గడిచిపోయాయి. సరళకు తనవల్ల పాండిత్యమే అబ్బుతున్నది కాని, అన్యథా మార్పేమీ కలగడం లేదు. శాస్త్రి కిది మనస్తాపం కలిగించింది. ఈమెను ఎవరు మార్చగలరు ! ఒకే ఒకడు, యీమెను మార్చగలిగేవాడున్నాడు. అతనే పవిత్రురాలినిగా చేయగలడు. కాని యీ పనిని చేసేందు కతను జంకుతాడా ? సరళ అతనిని గౌరవిస్తు



Akella Raghavendra Online-ias.com

న్నది; ప్రేమిస్తున్నది. సరళపట్ల ఎవరూ లోకంలో తీసుకోని ఆసక్తిని, అతను ప్రదర్శిస్తున్నాడు. అందుకే అతనంటే ఆమెకు ప్రేమ, అతని పెదవులనుండి ఒకమాట జారిపడితే చాలును, ఆమె మారిపోతుంది; తప్పదు !

విశ్వానాధశాస్త్రి సరళయింటికి వెళ్ళినప్పట్నుంచి, ఆవిడ కోవెలకురావడం మానివేసింది. ఇది రంగనాధయ్యరుకు విచిత్ర మనిపించింది. నది ఒడ్డుకు వారంవారం షికారుకు వెడుతున్నాడు; సరళదర్శనం దుర్లభమయింది. ఇదంతా శాస్త్రి గురుత్వ ప్రభావమేననుకున్నాడు. ఇకశాస్త్రి ఆమెను మార్చేదేమిటి, వున్న ఆ కాస్త దైవభక్తీ సరళలో పోతోన్న తరవాత ! తనే స్వయంగా వెళ్ళి బుజ్జగించి, లోకప్పుతీరూ తెన్నూ బోధించి ఆమె నొక గృహిణిగా ఎందుకు మార్చకూడదూ? అతనిలో ఈఆలోచన లేచేసరికి, ఎదురుగా శాస్త్రి వచ్చి 'చేయవచ్చును; కాని నువ్వు నైతికంగా పిరికి వాడివి!' అన్నట్లయింది. ఉద్యమమే ఉదాత్తమైన దయినపుడు, జంకు దేనికి ? రహస్యం ఎందుకు ? సోక్రటీస్ నిర్భయంగా స్త్రీలతో మాట్లాడేవాడుకాడా ? వెలయాలుకదా అనిచెప్పి, ఆమె ఆహ్వానాన్ని బుద్ధుడు తిరస్కరించేడు కనుకనా! మానవుల అవస్థలను తెలుసుకోవాలంటే వారితో లీనమైపోవాలి; కవులు కలిసిపోవాలి. కవుల కీ విశేషాధికారం వుంది. జీవితాన్ని పరిపూర్ణంగా పరిశీలించాలనే కోరిక న్యాయమైనది.

ఇంతవరకూ అతను సంశయవాదే; దేవుడు వున్నాడా లేడా అనే తర్కంతో పరిశోధిస్తున్నాడు. కాని ఈసారి దేవుడున్నాడనే నమ్మకం కొద్దికొద్దిగా కలగ నారంభించింది.

Akella Raghavendra
Online-ias.com

పూర్వపు నమ్మకం మెల్లిమెల్లిగా సడలిపోతూంది. ఆత్మ, పరమాత్మ. జీవుడికి వేరేలోకం వున్నాయి; సాజాత్యంవున్న జీవుళ్ళమధ్య అద్భుతాకర్షణ వుండి వుండాలి. మహో ఉద్రేకం, ఈశ్వర ప్రేరేపితమైన ఉద్రేకం బ్రౌనింగ్ మహాకవిని ఆవేశించింది! అందుకే నిజమైన ప్రేమ ఎన్నటికీ వ్యర్థం కాబోదని ఆలాపించాడు. ఇది గంభీరసత్యమే.

రంగనాథయ్యరు విచిత్రమైన మనస్తత్వంలోపడి కొట్టుకుంటున్నాడు. విజ్ఞానశాస్త్రాభ్యాసం, సంశయ నివృత్తికిమారు సందేహాలను కలిగిస్తోంది. సంశయాల మబ్బుతెర కళ్ళకు కమ్ముకు వస్తోంది. కూడని అనుభవాల ఆనందంకోసం తాపత్రయపడుతూ, మోసగిస్తోంది. ప్రతిఘటించ వీలులేని, అత్యంత ఆకర్షణీయమైన వస్తువేదో తనను దగ్గరకు లాగుకుంటున్నది. దీనికిగల హేతువేమిటి! ఆలోచించి చూస్తే ఆకర్షణ అర్థంలేనిదికదా! అడుగడుగునా యిదే తర్కం అతన్ని పీడిస్తోంది; దుఃఖపెడుతోంది; విసిగిస్తోంది.

*

క్రిస్టమస్ సెలవులు వచ్చాయి. 'సి' అనే పట్టణంలో సంఘ సంస్కారులు సభ జరుపుకుంటున్నారు. అందులో రంగనాథయ్యర్, పడుపువృత్తిమీద, ప్రధానమైన తీర్మానమొకటి ప్రతిపాదింపవలసివుంది. కానైతే ఆయన యీ మీటింగులకు హాజరు కాలేకపోయాడు. కేవలం లేబరేటరీలో కూర్చుని ఏకాంతవాసం చేస్తున్నాడు. ఎలక్ట్రిసిటీమీద

Akella Raghavendra's
Online-ias.com

ప్రయోగాలు చేస్తూ తనను తానే మరిచిపోతున్నాడు. రోజుల తరబడి యిదే పరిశోధన.

ఒకనాటి సాయంకాలం, చేసిన ప్రయోగం చూసుకుంటుంటూ, సంతోషం పట్టలేకపోయాడు. అతని వదనం ఉజ్వలంగా వుంది. కనులలో సంతృప్తి వెల్లివిరుస్తోంది. అందరూ కోరదగిన పరిశోధన విజయవంతంగా ముగియవచ్చింది! ఆనందంతో, ఆవేశంతో, కుర్చీమీద చతికిలపడ్డాడు. ఎదురుగా బెంచీమీద ఒక చక్కని ముద్దులొలికే పిల్లకూర్చుని వుంది. ఆ పిల్లవి నల్లనికళ్ళు; గాలి కెగిరే ఉంగరాలజుత్తు. అప్పుడే కనుచీకటి పడుతోంది. ఎదురుగావున్న దెవరని చూశాడు. ఏదో భ్రమ తప్పితే మరేమీ లేదు. కళ్ళు నులుపుకుని మళ్ళీ చూశాడు. భ్రమ కాదు; నున్నగా జారిపడుతూ ఉంగరాల జుత్తులోవున్న అతి చక్కని చిన్నది! ఆ పిల్లను చూడగానే, కవితావేశం ఉప్పొంగి యింగ్లీషులో పాడడ మారంభించాడు:

"ప్రేమయన్నది అసలె తెలియదు
ముద్దులొలికే పసిపాపకు!
చావె, మేలని ప్రేమకన్నను
కొంచమైనను తెలియదాయెను!"

పాట ఆపి, బాలికను సమీపించి యిలా యింగ్లీషులోనే, ఆమె కర్థమవుతుందనే కాబోలు, ప్రశ్నించాడు:

"ఇక్కడ నీకున్న పనేమిటి పిల్లా?" ఆ పిల్ల బిత్తర పోయింది ఇదేమీ పట్టించుకోకుండా "ఇంద్రలోకంనుంచి అమృతం తెచ్చావా? నరకంనుంచి యమపాశం తెచ్చావా?" ఆ చిన్నపిల్ల మరీ గాభరాపడసాగింది. వణకుతూ అతనిచేతి

Akella Raghavendra's OnlineIas.com

కొక ఉత్తరం అందిస్తూ "ఇది మా అక్కయ్య..." అని ఆగింది. ఉత్తరం అందుకుని చూసుకున్నాడు,

"నువ్వు సరళ చెల్లెలివా?"

"అవును."

"పేరూ?"

"తరళ."

"తరళా!"

రంగనాథయ్యరు ఉత్తరం లోలోపలనే చదువుకో సాగాడు. పిల్ల దస్తూరీ ముత్యాలసరాలవలె వుంది. ఉత్తరంలో తరళ రెండు సంస్కృతశ్లోకాలను రాసింది. రసస్ఫూర్తి ప్రతి పాదకాలయిన ఆ శ్లోకాలు అగాధాలలోనికి దారి చూపిస్తున్నాయి. చదువుకొన్నాడు; మళ్ళీ మళ్ళీ. అర్థం చమత్కారంగా వున్నట్టు తోచింది. "చంద్ర కాంతిని ఆస్వాదించే చకోరం యితరమైన ఖాద్యాలను తిరస్కరిస్తుంది. కాని అయ్యో! మేఘపంక్తులు రేరాజును కప్పివేశాయి. మిణుగురుపురుగు 'నేను నీకానంద మిస్తాను; ఇక్కడే వున్నాను' అని నిశతో చెపుతున్నది. కాని రాత్రి ఓదార్చబడలేదు. ఆమె చంద్రుని కోసం నిరీక్షిస్తోంది. చంద్రుడొకడే ఆమె చీకటులను తరిమి కొట్టగలడు."

ఈ శ్లోకాలలోవున్న తాత్పర్యం అతని హృదయాన్ని కరిగించివేసింది. సరళ ఆత్మ ఈ లేఖలో యిమిడివుంది. ఆమె ఆత్మ, ఆమె దేహంకంటె సుందరమైనది; నిర్మలమైంది; ఉజ్వల తేజోమయం. ఒక నీచకులంలో జనించిన స్త్రీలో యింతటి దేవతాస్త్రీల లక్షణాలుండడం ఆశ్చర్యం!

Akella Raghavendra's Online-ias.com

"నీ పే రెవరమ్మా? తరళే కదూ! తరళా! నీ కింగ్లీ షొచ్చునా?"

"కొద్దిగా నండీ!"

"స్కూల్లోనే చదువుతున్నావా?"

"అవును"

ఈ సమాధానం విని రంగనాధయ్యకు మొదటకొంచెం ఆశ్చర్యపడ్డాడు; సానిపిల్లకు గరల్స్‌స్కూల్లో ఎలా ప్రవేశం కలిగిందని అతని సంశయం; అహఁ! యిందులో ఏముందీ; తను గర్భగుడిలా చూసుకూంటూన్న లేబరేటరీలోనికి ఆ పిల్ల ఎంత నిర్భయంగా దాడిచేసింది? ఇక స్కూల్లో ప్రవేశించడమంటే వింతేముంది! సరళ చిట్టిచెల్లెలు యిక్కడకు రావడమే గొప్ప; ఆ పిల్లకు స్వాగతం! తను ఇంగ్లీషులో మాట్లాడితే ఆ పిల్లకు అర్థం కాకపోవచ్చును? తెలుగులోనే ప్రశ్నించాడు.

"ఈ రహస్యం ఏమాత్రం బయటకు పొక్కనీయకేం?"

"అలాఅనే చెప్పి నన్ను పంపించారండీ!"

"చాలా మంచిపిల్లవి! మీ అక్కతో ఈవాళ వస్తానని చెప్పేం; వచ్చి నాలుగు విషయాలూ బోధిస్తానని చెప్పు."

"అలాగే సార్!"

"అచ్ఛా! మీ అక్కతో నాకు పనుంది. ఎవర్నీ రానీయవద్దు; ఆఖరికి మీ అమ్మనుకూడా."

"ఎవర్నీ రానీయఁవండీ! మీ రొక్కరే మాట్లాడుదురుగాని."

"అదే మరి! నువ్వూ సరళా తప్ప మరెవ్వరూ వుండొద్దు."

Akella Raghavendra's Online-ias.com

అలాగే నని తరళ బుర్ర ఊపుతూ వెళ్ళిపోయింది. ఆ సాయంకాలం రంగనాథయ్యారుకి సంతాపమూ కలిగింది; ఉల్లాసమూ పుట్టింది. సరళ యింటికివస్తానని వాగ్దానం యిచ్చే టంతటి అలసత్వం ఎందుకు కలిగింది? ఏమిటీ దౌర్భాగ్యమని కాస్సేపు చికాకుపడ్డాడు. తానొక ఘనకార్యార్థం ప్రాణాలను అర్పించే మహాత్యాగిగా భావించుకున్నాడు. సరళతో ఐక్యత కోసం, స్వర్గానందం కోసం, దేనినైనాసరే త్యజించాలి. జీవితంలో ఏది శాశ్వతం? నిర్మలమైన ప్రేమ పవిత్రమైనది. ప్రేమికుల హృదయాలమధ్య తన క్రూరసంప్రదాయాలతో, ప్రపంచం అడ్డుగా నిలబడుతోంది; సమాజం పుట్టినదాది, ఇదే పద్ధతి. సాటి ఆత్మకోసం, హృదయం పరితపిస్తుంది! పెరిక్లెస్సు, పాపం! ఎస్పేసియావంటి దేవతకోసం పరితపించిపోయాడు; ......కాని ప్రపంచం! ఆహా! ఆ ప్రేమికుల హృదయాలను వేరుచేసింది. మానవుల ఆనందాన్ని చూసి గ్రీకు దేవతలకంటె కూడా, అధికంగా యీలోకం కళ్ళుకుట్టుకుంటున్నది. ఎంత చూడలేనితనం!

౬

చీకటిపడింది. చిన్న చిన్న తుంపరులు పడుతున్నాయి. మాటు మణగింది. వీధులు నిశ్శబ్దంగా వున్నాయి. సందులన్నీ దాటి చుట్టుదారిని అయ్యారు, సరళయింటికి వెడుతున్నాడు. ఆవిడ యింటిముందు, ప్రత్యేకం, ఛైర్మన్ స్నేహితుడు వేయించిన వీధిలాంతరు వెలుగుతోంది. ఆ ఇంటి క్రీ నీడలోనించు

న్నాడు. ఎవరైనా చూస్తారేమోనని గుండె బితుకుబితుకు లాడుతోంది. నరాలు జివ్వుజివ్వున లాగివేస్తున్నాయి. వీధి లాంతరు దెయ్యంలా చూస్తోంది. ఎన్నడూ దేనికీ అదరనిగుండె ఝల్లుమంది. తొందరగా యింటికిపోవడం మంచిదేమో అనుకున్నాడు. ఎందుకొచ్చిన గొడవ, హాయిగా యింటికిపోయి పడుకోక?...ఇంతదూరమూ వచ్చాక తీరాచేసి, యింటికి రిక్త హస్తాలతో వెళ్ళిపోవడమా? ఇంట్లోకివెళ్ళి ధైర్యంగా ఆమెతో మాట్లాడితే వచ్చే ప్రమాదమేముంది?

అతని హృదయం ఉయ్యాలలా అటూఇటూ ఊగుతోంది. చీకీమెట్లు గబగబ ఎక్కి, సంశయంతో గిరుక్కున వెనక్కితిరిగి, దిగిపోతున్నాడు. ఇంటికి తిరుగుమొహం పట్టాడు. నాలుగడుగులు వేసేసరికి వెనకఎవరో పిలిచినట్లయింది. అవును ఆ గొంతు సరళచెల్లెలు తరళదల్లేవుంది! అతన్ని పిలుస్తూ చనువుగావచ్చి దగ్గరగా నిలబడింది. ఇంతసేపూపడ్డ గాభరాను చూసి యీచిన్నది తననొక పిచ్చివాడికింద జమకట్టలేదుకదా! ఆ పిల్ల చలాకీగా మాట్లాడుతూ లోనికితీసుకెళ్ళింది. మేడ మెట్లు చూపించింది, ప్రొఫెసరు మేడమెట్లు ఎక్కుతూంటే, గదిలోంచి గుప్పున పూలవాసనకొట్టింది. అగరుధూపం అలముకుంది. వింతవింత పరిమళాలు స్వాగత మిస్తున్నట్లనిపించింది. స్వాగత మందుకుని, రెండవ అంతస్థులోనికి వెళ్ళేసరికి పుగాకు వాసన, సారాయికంపు ముక్కుపుటాలను బద్దలుకొట్టసాగింది. శరీరమంతా వణుకుతోంది. హాలులో ఒకమూల ఆయిల్ లాంపు వెలుగుతోంది. బీరువాలు, సోఫాలు, కుర్చీలు గదికి నిండుగా వున్నాయి. అలంకరణ కొంత పాతకాలపుది; మరి కొంత

Akella Raghavendra
Online-ias.com

యీకాలపుది! రవివర్మ రంగురంగుల పటాలు, తంజావూరు నాయకరాజులనాటి పౌరాణిక చిత్తరువులు గోడకు వేళ్లాడుతున్నాయి. ఈ అధునాతన శతాబ్దంలో వుండతగని అవిఎంతో అనాగరికంగా వున్నాయి! గోడల పొడవునా అక్కడక్కడ నగిషీ చెక్కినగూళ్ళు వున్నాయి. వాటిలో కర్ర లక్క, పోర్సిలీను బొమ్మలు, వస్తువులు చిందరవందరగా పడివున్నాయి. మచిలీలో తయారైన సన్నని తెల్లనిబట్ట సీలింగుకు కప్పబడి వుంది. దానిమీద కృష్ణుని రాసక్రీడ చిత్రితం; రంగురంగుల గ్లోబులు, జిగజిగమనే గాజువస్తువులు సీలింగునుంచి వేళ్లాడుతున్నాయి. పెద్ద చందనపు పందిరిపట్టెమంచం హాలులో ఒక మూలను ఆక్రమించుకుంది. దానిమీద విలువైన దుప్పట్లు, పరుపులు పరిచివున్నాయి. నేలమీద అరిగిపోయిన ఏలూరు తివాసీవుంది. తివాసీమీద గీసిన అగ్గిపుల్లలు, సిగరెట్టు పీకలు, గ్లాసులు, హుక్కా గొట్టాలు, కిళ్లీముక్కలు, పీకదానలు, చిందరవందరగా కనిపిస్తున్నాయి. ఏహ్యమైన ఈగది వాతావరణం అతనికెంతో జుగుప్సను కలిగించింది. తరతరాల నుంచీ, పాపపంకిలమైన అతి నీచపు కామకృత్యాలకిది నిలయం; లెక్కలేని జీవితాలను నాశనంచేసి పొట్టనుపెట్టుకున్న ఈ గది కంటె అపవిత్రమైన స్థలం యింకొకచోట వేరే వుంటుందా ? ఇక్కడ జీవిస్తూనే సరళ ఉదాత్తతను ఎలా కాపాడుకోగలిగింది? ఇంతకీ నేను దుస్సాధ్యమైన కార్యాన్ని సాధించబూనడం లేదు కదా! ”

రంగనాథయ్యరు సరళ చెల్లెల్ని “ఈ నరకకూపంలో మీరెలా గడుపుకొస్తున్నారమ్మా!” అని అడిగేడు. “కాదండీ !

Akella Raghavendra
Online-ias.com

ఇది మా అమ్మ పడకగది!" అమాయకంగా తరళ జవా బిచ్చింది.

"ఇందులో ఆశ్చర్యం లేదులే! ఈ మురికికూపంలోంచి త్వరగా అవతలకి తీసుకెళుదూ తల్లీ!" ఈ మాట విని ఆ పిల్ల చరచర హాలులోంచి నడిచివెళ్ళి తలుపు తెరిచింది. "ఇలా రండి. ఇటే ఇటే."

8

సరళ గదిలోనికి వెడుతూ రంగనాథయ్యరు "హమ్మయ్య! నరకంలోంచి స్వర్గానికి" అన్నాడు. అతను చూసిన మొదటి గదికీ, దీనికీ ఎంతో వ్యత్యాసముంది. గోడలు అందంగా అద్దంలా మెరుస్తున్నాయి. గదికి నాలుగు ద్వారాలు, ఆరు పెద్దకిటికీలు వుండడంవలన గాలి విస్తారంగా లోనికి వీస్తోంది. డోము వేసిన పెట్రోమాక్సులైటు, వెన్నెలలా గదినిండా కాంతినిజల్లుతోంది. ద్వారబంధాలకు మామిడితోరణాలు, బంతిపూలదండలు వింతశోభ నిస్తున్నాయి. గదిలో తెల్లని మార్బుల్ బల్లవుంది. దానిమీదకు అప్పుడే ఎగిరివచ్చివాలిందా అన్నట్టు ఒక ఎనామిల్ నెమిలి విగ్రహం, పింఛం విప్పుకొని పింఛంలోనుంచి వూదొత్తుల వాసనలను గదంతా నింపుతోంది, పెయింటింగులు, రామాయణ భారతకథలకు చెందిన చిత్రాలు, ప్రపంచ ప్రముఖుల, సంఘ సంస్కర్తల, కాంగ్రెసు నాయకుల ఫొటోలు గది నలంకరించాయి. గోడలకు రెండు నిలువుటద్దాలు అమర్చబడి గదిశోభను ద్విగుణీకృతం చేస్తున్నవి. గది మధ్యను పెద్దసోఫా,

దాని చుట్టూ కుషన్ కుర్చీలు, పడుకునే మంచాలు వున్నాయి. ఓక్ కర్రతో చేయబడి పాలిష్ చేసిన రివాల్వింగు బుక్కు కేసొకటి వుంది. దానిమీద మహామేధావుల, ప్రపంచ వీరుల బస్ట్లు వున్నాయి. కిటికీవద్ద నల్లనిబల్ల వుంది. దానిమీద ఒక వీణ, గులాబీపూల మధ్యను వుంచబడింది. రంగనాథయ్యారు అటు చూశాడు. ఆశ్చర్యం! తన ఫోటో, బల్లమీద కనిపించింది. 'ఈ సొగసులాడి మనసును వశపరచుకునే ఆకర్షణ ఈ రంగనాథయ్యారులో ఏమున్నదనీ?' అని ప్రశ్నించుకున్నాడు. 'నాలోవున్న అందంకాదు; కాని నాలోని మేధాశక్తి ఆవిడ మనసును పట్టుకునివుంటుంది. ప్రేమ ద్వారాలను ప్రేమే తెరవాలి. పాపం! సరళ వెర్రిపిల్ల. ఒకరి అభిమానాన్ని ఎరగదు; ప్రేమనుకూడా...”

పక్క హాలులోంచి ఎవరిదో బరువైన పాదధ్వని వినిపించి అటు తిరిగిచూశాడు. ఎవరూ రావడంలేదు; తలుపులు చప్పుడుకాకుండా మూసివేసాడు. 'అవతల హాలులో అనాగరికత, వికృతం, జుగుప్స; ఇవతల గదిలో సౌందర్య కళామయ నైర్మల్య వాతావరణం! ప్రకృతిలో ద్వంద్వశక్తుల సంపుటీకరణ యిక్కడే గోచరిస్తోంది' అనుకుంటూ తరళను పిలిచాడు.

“ఆ తలుపులు వేసేద్దూ, నీకు పుణ్యం వుంటుంది. కంపు చంపుకుతింటోంది.”

“సృష్టిలో అనాదినుంచీ పాపం, పుణ్యం ఒకదానిప్రక్క యింకొకటి వుంటూనే వున్నాయ్” అనే జవాబు వినవచ్చింది, అయ్యారు నిర్ఘాంతపడ్డాడు. చిన్నపిల్లలకు యింతటి బరువైన

Akella Raghavendra
Online-ias.com

మాటలే!......కొంచెం ఆగి చూసేసరికి సరళ ప్రత్యక్ష మయింది.

తగుమాత్రపు అలంకారాలు ఆమె అభిరుచి గొప్పదని వ్యక్తం చేస్తున్నాయి. వస్తూనే సరళ నమస్కరించి కూర్చోం డని అతనికి కుర్చీచూపించింది. అతను కు ర్చోగానే తరళ బయ టకు వెళ్ళిపోయింది. సరళ ముందుకువచ్చి, ఎదురుగా ఉన్న బల్లమీదకువంగి, మోచేతులాని, చేతులమీద మొహంపెట్టు కుని నిలబడిచూస్తోంది. ఆవిడ అందాన్నే తాగేస్తున్నాడా అన్నట్టు అతనూ తదేకదీక్షతో ఆమెవంక చూస్తున్నాడు. సరళ సిగ్గుతో తలవొంచుకుంది. కాలి బొటనవేలుతో నేలరాస్తోంది. తను అలా చూడడం మొరటుతనమని అతనికి గుర్తింపుకు రాలేదు. సరళ కనిపించగానే, యింతకుముందు తాను తయారు చేస్తున్న ఉపన్యాసం మర్చిపోయాడు. ఇపు డాతనికి ఒకటే కోరిక. లలితమైన ఆమె పెదవులమీద అచ్చువేసినట్లు ఒక ముద్దుపెట్టుకుంటే! ఎవ రడ్డుతారు?

ఎంతో కష్టంమీద కోరికను లోపలనే అణచుకున్నాడు. సరళ అనిన ఆఖరుమాటలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ "అదంతా నిజమే! కాని అవినీతి కోరదగినదేనా? మీరు చెప్పినట్లు నీతి పక్కనే అవినీతి నిల్చివున్నదీ అంటే, దాన్నిచూసి సహించ మని కాదు! పూర్తిగా నిర్మూలించమని."

"మీవంటి విజ్ఞానులముందర, మాబోటి అజ్ఞానులం నోరు మెదపగలమా?"

"నోరు మెదపలేరుకాని మీవంటి శిష్యురాళ్లు మావంటి గురువులచేత నానా అసందర్భాల్నీ మాట్లాడించగలరు!"

" చెడు పెరుగుతోన్నకొద్దీ మంచి క్షీణిస్తూనే ఉంటుంది. లోకసహజమే మరి ! "

అందుకే అవినీతిని మటుమాయం చేయాలి ! "

" ఎలా పారద్రోలడమో చెప్పండి! విజ్ఞానం వృద యించేవరకూ, మంచీచెడ్డా, ఒక సరసనే పెరిగాయికదా! మాయ అనేది ఒకటుందంటాన్నేను. ఆ మాయకీ, నీతీ అవినీతి అనేవి రెండూరెండు కవలపిల్లలు. మరి మాయలేని సృష్టేలేదూ ! "

సరళ చెప్పిన యీ మాటల అర్థం తెలియక రంగనాథయ్యరు తికమకపడ్డాడు, ఒకక్షణం నిశ్శబ్దంగా గడిచాక, అతను సరళ నుద్దేశించి " దేవతాస్త్రీలా కనిపిస్తున్నావు సరళా ! నేను సోక్రటీస్‌నని చెప్పుకోబోవడం లేదు; కాని నువ్విప్పుడు చెప్పినదంతా, కేవలం వేదాలలోని మిస్టిసిజం. అది వేదపండితులకే అర్థంకాదు : ప్రత్యక్షజీవితంలో మనం ఎదుర్కొంటూన్న విషమ సమస్యలను పరిష్కరించుకుందుకు యీ వేదవిజ్ఞానం ఒక్క పిసరు అక్కరకురాదు. ఏ జ్ఞానంగురించి పండితులు మాట్లాడుతున్నారో, ఆ విజ్ఞానం అందరికీ అందేదికాదు; కొంత మందికే సాధ్యం; అదైనా నాకు సందేహమే ! "

" అయితే మనకు పనికివచ్చే జ్ఞాన మెలాంటి దంటారు ? "

" అది ఒకే ఒకటి; యుగయుగాల జీవితానుభవం ! ఈ విజ్ఞానమే మనదైనందిన జీవితానికి సహాయకారి; చీకటిలోంచి వెలుగులోకి తెస్తుంది."

" మీలాంటి గురువుల ఉపదేశం పొందుతూ, యీ జీవితాన్ని వెళ్ళబుచ్చుకుంటాను."

Akella Raghavendra
Online-ias.com

"నే నేమీ మహానుభావుణ్ణి కాను. నా మీద అభిమానంకొద్దీ నువ్వలా అనుకుంటున్నావు కాని నే నా పొగడ్తలకు తగను సరళా! నేనో కాలేజీ మాష్టర్ని...కాని నీ మనోనిశ్చయం గొప్పది. ఈ జీవితంనుంచి, నీ ఉదారస్వభావానికి తగని యీ మలినజీవితంనుంచి, బయటపడు; అందుకు నా చేతనైన సహాయంచేస్తాను."

"ధన్యురాలిని. దేవుడి దయ నామీద వుంది. లేకుంటే మీరు నా దగ్గిర కెందుకువస్తారు చెప్పండి! నాది అపవిత్రమైన జీవితమని మీవల్ల యిప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను. నా జీవితంమీద నాకే అసహ్యంగా వుంది. ఛీ, ఛీ! నన్నీ మురికి కూపంనుంచి బయటకు తీసుకుపోరూ? నన్ను కనికరించి, ప్రబోధించండి. మీతో ప్రపంచపు చివరికైనా పయనించి వస్తాను. రక్షించండి."

'ప్రపంచపు చివరలవరకూ' ఆమె తనతో పయనించడం! ఇది కాదు ప్రొఫెసరు వాంఛించినది.

"నా ఉద్దేశం అదికాదు సరళా! నువ్వీ జీవితపద్ధతిని విడిచిపెట్టాలని నా కోరిక; విడిచిపెట్టి..."

"ఏం చేయమంటారు?"

"నిన్నెవరూ ప్రేమించడం లేదూ?"

"నన్నా? ప్రేమించడమా? ప్రేమించడం! ఎంత విరీత మాటలండీ మీవి."

"ఏమీ?"

"మీరు తీసుకుంటోన్న యీపాటి శ్రద్ధ ఎన్నడూ ఎవరూ తీసుకోలేదు? మా అమ్మ వుందీఅంటే అది నాకు

అమ్మో కాదు. పోనీ, మా యింటికొచ్చే మనుష్యులో అంటే వాళ్ళు ప్రేమనేది ఒకటుంటుందనే మాటే వినివుండరు !”

ఆమె నల్లని కనురెప్పలనిండా నీరు నిండుకుంది. కన్నీటి బొట్లు జలజల రాలిపడుతున్నాయి. హృదయం ద్రవించ సాగింది. ఆవిడస్థితిని చూసి ప్రొఫెసరు జాలిగుండె కరిగి పోతున్నది. కాని, ఆమెను ఏమి చేయడం ? తనవెంట లోకం మధ్యకు తీసుకువెళ్ళే ధైర్యం అతనికి లేకపాయె !

“ఎవరైనా వివాహంచేసుకుంటే బాగుండును సరళా!”

“అంటే ఎవడో ఒక ఛండాలుడికి నేను కలకాలం పూర్తిగా బానిసనై పడి వుండాలని మీ తాత్పర్యం!” సరళ మందహాసం చేసింది. కొంచెంసేపు ఊరుకుని మళ్ళీ అంది. “నాబోటి భోగంపిల్లలను ఏ మర్యాదస్థుడు పెళ్ళాడతాడో చెప్పండి మీరే!”

సరళ వేసిన ప్రశ్న రంగనాథయ్యారుకు యింతకు ముందెన్నడూ తట్టివుండలేదు. ఈ సమస్యను సంపూర్ణంగా ఎన్నడూ చర్చించలేదు. వ్యభిచార నిర్మూలన ఎలాసాధ్యమో, ఎలా అసాధ్యమో అత నాలోచించలేదు. పుస్తకాలలోని సిద్ధాంతాలు, వల్లెవేయడం తప్ప, అవి జీవితంలోనికి పరివర్తింప చేయడ మెలాగో ఊహించుకోలేదు; భోగంపిల్లలంటే ఒకటే నిర్వచనం. వాళ్ళు జీవితంలో ఓడిపోయిన స్త్రీలు! పశుప్రవృత్తికి వ్యతిరిక్తమయిన వాదనలను పోగు చేసుకోవడంతోనే కాలం గడిచిపోయింది. సైనికుడిలా ఈ పుస్తకవిజ్ఞానంమధ్య కవాతు చేస్తున్నాడు...ఇప్పుడు అతని

Akella Raghavendra
Online-ias.com

అలసత్వం అతనికేతట్టి ఒళ్ళు సీరు విడిచిపోయింది... చిట్టచివరకు అత ననుకున్నాడుకదా, 'నేనే రాజునైతే, డబ్బు చూపించి అన్నీ గెల్చుకొద్దును. సరళను చదువుకున్న కుర్ర వాడికిని చూసి, ధనాశ చూపి, పెళ్ళిచేద్దును...పోనీ, మాట వరసకు తనొక రాజుగా పుట్టాడనుకుందాం. అప్పుడుమాత్రం సరళను పెళ్ళాడగలిగే విద్యావంతుడు, యువకుడు అందగాడు దొరకాలికదా?, తనకు పెళ్ళికాకుండావుంటే ఎంత బాగుం డును! ప్రపంచాన్ని ధిక్కరించయినా, సరళను పరిణయ మాడేవాడు.

ఇద్దరి మధ్యను సంభాషణ ఆగిపోయింది. మౌనంగా ఆతను కూర్చున్నాడు. మొహంవివర్ణమయింది. నిశ్చలమైన ఈ నిశ్శబ్దత ఎంతో చికాకు కలిగిస్తోంది. సరళ యథాలాపంగా బల్లమీదను వున్న వీణ తీసింది. సోఫా చివరకు వెళ్ళి చతికిల బడి, మధురమైన కృతిని కిన్నెరకంఠంతో పాడసాగింది. అతనికి సంగీతమంటే ప్రాణం. కృతి ఎంతో బాగుంది. రాగం హాయిగా వినవస్తోంది. పాము పడగవిప్పి ఆడినట్టు, లేడి గంతులు వేసినట్టు, అతనిహృదయం ఆనందించసాగింది. నాజూకైన వేళ్ళతో వీణను మీటుతుంటే, సరళ అప్సరసలా స్ఫురిం చింది. వీణమెట్లమీదనే ఆడే ఆమె వేళ్ళు ఎంత అందంగా వున్నాయని! నిస్తబ్ధతగా వున్న ఆ వాతావరణంలో వినిపించే సంగీతం అతన్ని బాహువులతో బంధించినట్లనిపించింది. నిస్సహా యురాలైన ఒక పిల్లను ఉద్ధరించడ మెలాగనే అతని ఆలోచ నాహారం తెగిపోయింది. మునిగిపోతున్నాడు; ఆత్మను కరిగించే సంగీతంలో మునిగిపోతున్నాడు! మునిగిపోతూ

ఊహాప్రపంచంలో తిరుగుతున్నాడు! 'దీనికంటె వేరే స్వర్గం ఎక్కడో వుంటుందా ? అర్థంలేని పురాణకల్పనలు! దేవతలకు మల్లేవున్న ఆమె పెదవులను ముద్దుపెట్టుకోవడమే నిర్వాణం. చిదానందమనే వెర్రివేదాంతంలోపడి మహర్షులు యీ నిర్వాణాన్ని పొందలేకపోయారు.'

సరళ వేళ్ళు వీణమీద యింకా నృత్యం చేస్తున్నాయి. జావిళీ రసవత్తరంగా ముగియబోతూవుంది. సన్నగా, తీయగా సంగీతం గదినంతా ముంచెత్తుతోంది. "నిజంగా ప్రపంచపు చివరలవరకు నాతో రాగలవా సరళా!" ప్రొఫెసర్ లేచి గబుక్కున ముందుకు వెళ్ళాడు. ఆమె పెదవులను ముద్దుపెట్టుకున్నాడు. సరళ చేతిలోని వీణ జారిపోయింది.

బయట వరండాలోంచి వికటాట్టహాసం వికసించసాగింది. రంగనాథయ్యరు గాభరాపడి బెదురుతో చూశాడు. "సంస్కారణంటే యిదే! ఒకరిని లేవనెత్తబోయి మనమే కిందబడ్డాం!" అనే మాటలు వినిపించి, ప్రొఫెసరు కంగారుపడుతున్నాడు. పళ్ళన్నీ మచుటకు కనిపించేటట్టు నవ్వుతూ "దగాలోపడ్డాను; మోసం మోసం" అని వికృతంగా అరిచాడు. 'దగాలోపడ్డా'ననే మాటవిని సరళ సిగ్గుపడిపోయింది; ఆశ్చర్యపడింది. అమాయకంగా నవ్వింది. తెల్లబోయిచూసింది. ప్రొఫెసరు మెల్లగా మేడదిగి ఇంటికి పరుగెత్తసాగేడు.

తొందరగా అంగలువేసుకుంటూ వీధిలోనికి వెళ్ళేసరికి మేడమీదనుంచి 'దొంగ దొంగ' అనేకేక వినిపించింది; పోలీసులలైట్లు అతని మొహంమీద పడబోతూవుంటే తప్పించుకుని రంగనాథయ్యరు యింటికి దారితీశాడు.



Akella Raghavendra's Online-ias.com

కొంతదూరం నడిచేసరికి పరిచయస్థులు ఎదురై "ఇంత రాత్రివేళ ఎక్కడనుంచి ప్రొఫెసరు?"...ఆ రాత్రి అర్జెంటుగా ఏదో స్వంతపనిమీద రంగనాథయ్యరు ఊరువదలి ఎక్కడికో వెళ్లిపోయాడు!

మర్నాటి ఉదయం, అమితగౌరవనీయుడు, సహచరుడు, ప్రొఫెసర్ రంగనాథయ్యరు పంపిన రాజీనామాలేఖను, ప్రిన్సిపాల్‌గారు చూసి, కంట నీరుపెట్టుకున్నారు. తను పడిన దురవస్థను వివరిస్తూ ప్రొఫెసరు, ప్రత్యేకించి ప్రిన్సిపాల్‌గారికి రాసిన ఉత్తరంలోని పంక్తులను చదువుతున్నప్పుడు, ఆయన కళ్ళు నీళ్ళతో గిర్రున తిరిగాయి!

★

Akella Raghavendra's
Online-ias.com

Akella Raghavendra's
Online-ias.com

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2.

Akella Raghavendra's
Online-ias.com